

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 415 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 9 మే 2025 | వెల : 4/-

# ఆపరేషన్ సిందూరే మీకు సమాధానం





- దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదు
- భారత్ వైపు కన్నెత్తి చూస్తే.. భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లే
- ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాలు ఉండొచ్చు.. భిన్న సిద్ధాంతాలు ఉండొచ్చు
- కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఉగ్రవాదుల పీచమణిచేందుకు ఏ చర్య తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుంది

హైదరాబాద్

ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత సార్వభౌమత్వం మీద దాడి చేయాలని చూసేవారికి ఈ భూమ్మీద నూకలు చెల్లినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా హైదరాబాద్‌లో చేపట్టిన ర్యాలీలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉగ్రమూకలకు ఆయన తీవ్ర - మిగతా3లో

# వారికే హైడ్రా అంటే భయం



- హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రానివ్వొద్దనే 'హైడ్రా' తెచ్చాం
- దేశంలోని పలు మెట్రో పాలిటన్ నగరాల్లో జీవించలేని పరిస్థితులు నెలకొంటున్నాయి
- చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా వదలం
- పేదలు తమ కాలనీల వైపు రాకుండా కొందరు బలవంతులు అడ్డుగా గోడలు కడుతున్నారు
- ఆక్రమణదారులను అడ్డుకోవడానికే హైడ్రా
- 960 చెరువులు ఉండాల్సి ఉండగా, 461 చెరువులు కబ్జాలో ఉన్నాయి

హైదరాబాద్

పేదోళ్ల ఇళ్ల కూల్చడానికి హైడ్రా తెచ్చామని కొందరు ఆరోపణలు చేస్తున్నారని.. హైడ్రా అనేది కేవలం కూలగొట్టడానికి కాదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన హైడ్రా పోలీస్‌స్టేషన్ ప్రారంభత్సోవ సభలో మాట్లాడుతూ.. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా వదలం అని స్పష్టం చేశారు. పేదలు తమ కాలనీల వైపు రాకుండా కొందరు బలవంతులు అడ్డుగా గోడలు కడుతున్నారు. ఆక్రమణదారులను అడ్డుకోవడానికే హైడ్రా" అంటూ ఆయన చెప్పుకొచ్చారు. దేశంలోని పలు మెట్రో పాలిటన్ నగరాల్లో జీవించలేని పరిస్థితులు నెలకొంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రాని యొద్దని భావించి హైడ్రాను - మిగతా3లో



## పాక్ కుయుక్తులు.. భారత్ సీరియస్ వార్నింగ్

- పలు ప్రాంతాలను పాక్ టార్గెట్ చేసింది
- ఉత్తర, పశ్చిమ, భారత్‌లోని 15 ప్రాంతాలపై దాడులకు ప్రయత్నించింది
- 'ఆపరేషన్ సిందూర్'లో పాకిస్థాన్ సైన్య స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదు
- పాక్ దాడులను తిప్పికొట్టాం
- పాక్ మిస్సైళ్లను కూల్చేశాం

## పాకిస్తాన్‌కి ఇండియన్ ఆర్మీ సరైన గుణపాఠం చెప్పింది

- పాకిస్తాన్ ఉగ్రస్థావరాలపై ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది
- ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.
- భారత సైన్యం సమర్ధవంతంగా శత్రువుల మీద దాడి చేసి భారత సైన్య లక్ష్యాలను పూర్తి చేసి పాకిస్తాన్‌కి సరైన గుణపాఠం చెప్పింది

సూర్యాపేట

జమ్మూకశ్మీర్‌లో ఇటీవల భారత పర్యాట కులపై పాకిస్తాన్ ఉగ్రమూకలు దాడులు చేశారు. ఈ దాడిలో 26 మంది అన్యాయంగా చనిపోయారు. ఈ ఘటనను ప్రపంచవ్యాప్తం గా ఖండించారు. పాకిస్తాన్ చర్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలోనే పాకిస్తాన్‌కు ధీటైన సమాధానం చెబుతామని ప్రధానమంత్రి నరేంద్‌మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. చెప్పినట్లుగానే పాకిస్తాన్ ఉగ్రస్థావరాలపై ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో భారత బలగాలపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆపరేషన్ సిందూర్‌పై స్పందించారు. భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్ పాకిస్థాన్, ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది - మిగతా3లో



## సవాల్ చేస్తే చావుదెబ్బే..



- దేశ సమగ్రతే టాప్ ప్రయారిటీ: రాజ్‌నాథ్ సింగ్
- "మా సార్వభౌమత్వాన్ని ఎవరు సవాల్ చేయలేరు
- ఒక వేళ అలా అనుకుంటే ఊరుకునేది లేదు
- దాడులకు ప్రతి దాడులు తప్పవు.
- భారతదేశ సహనాన్ని పరీక్షించొద్దని పాక్ కు స్ట్రాంగ్ వార్నింగ్

## మందుపాతర పేలి ముగ్గురు పోలీసులు మృతి

- పలువురికి గాయాలు అయినట్లు సమాచారం.
- మావోయిస్టులు అమర్చిన మందుపాతర
- అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కోసం పోలీసులు కూంబింగ్




# పాక్ కుయుక్తులు.. భారత్ సీరియస్ వార్నింగ్





**ఢిల్లీ:** భారత్‌లోని పలు ప్రాంతాలను పాక్ టార్గెట్ చేసిందని.. ఉత్తర, పశ్చిమ, భారత్‌లోని 15 ప్రాంతాలపై దాడులకు ప్రయత్నించిందని కల్నల్ సోఫియా ఖురేషి తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్'లో పాకిస్థాన్ సైన్య స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదని.. ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడి చేశామని ఆమె స్పష్టం చేశారు. విదేశాంగశాఖ, రక్షణ శాఖ సంయుక్తంగా నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పాక్ దాడులను తిప్పికొట్టామని.. పాక్ మిస్సైళ్లను కూల్చేశామని వెల్లడించారు. నియంత్రణ రేఖ వెంబడి పాక్ జరుపుతున్న విచక్షణారహిత కాల్పుల్లో ముగ్గురు మహిళలు, ఐదుగురు చిన్నారులు సహా 16 మంది మృతి చెందినట్లు ఆమె వెల్లడించారు. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ మాట్లాడుతూ.. జలంధర్, లూథియానా, ఆదంపూర్, భటిండా, చండీగఢ్, నాల్, ఫలోడి,భుజ్‌లో పాక్ సైన్యం దాడులు చేసిందని.. మేం చేసిన దాడులు ఎక్కడా రెచ్చగొట్టేలా లేవన్నారు. నియంత్రణ కచ్చితత్వంతో మేం కేవలం ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడి చేశాం. మిలటరీ స్థావరాలపై మేం దాడి చేయలేదు. పాక్ దాడుల్లో 16 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని ఆయన తెలిపారు. కుప్వారా, బారాముల్లా, పూంచ్, రాజౌరీ సెక్టార్లలో పాక్ సరిహద్దు వెంబడి కాల్పులు జరుపుతోంది. పాకిస్తాన్ తనకేమీ సంబంధం లేదంటూ చేతులు కడుక్కునే ప్రయత్నం చేస్తోందని విక్రమ్ మిస్త్రీ అన్నారు. "పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు దిగితే.. ఇంతకంటే ధీటుగా సమాధానం ఇస్తాం. 65 ఏళ్ల నుంచి భారత్‌ను పాక్ రెచ్చగొడుతున్నా సహనంగా ఉన్నాం. పాకిస్థాన్‌తో ఎలాంటి దౌత్యపరమైన చర్చలు జరపడం లేదు. ఐరాసతోనే పాకిస్థాన్ అబద్ధాలు చెప్పింది. పాక్‌లో ఉన్న టీఆర్ఎఫ్.. లష్కరే తొయిబాకు అనుబంధ సంస్థ. ఉగ్రవాదులతో తమకు సంబంధం లేదని పాక్ బుకాయిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులకు పాకిస్థాన్ కేంద్రం. మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాదులు పాక్‌లో రక్షణ పొందుతున్నారు. బిన్ లాడెన్‌కు కూడా పాకిస్థాన్ ఆశ్రయం కల్పించింది. పాకిస్థాన్ ప్రోత్సహించిన ఉగ్రవాదులే.. పఠాన్‌కోట్, ముంబైలో దాడులు చేశారు. ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాక్ అధికారులు హాజరయ్యారు. ఉగ్రవాదులకు అధికార లాంఛనాలతో పాక్ అంత్యక్రియలు చేసింది. ప్రార్థనా మందిరాలను టార్గెట్ చేశామని అబద్ధాలు చెప్తోంది. మేం ఎక్కడా ప్రార్థనా కేంద్రాలను టార్గెట్ చేయలేదు. పూంఛ్‌లో సిక్కు పౌరులపై పాక్ కాల్పులు జరిపింది. పాక్ కాల్పుల్లో ముగ్గురు సిక్కులు చనిపోయారు, పహల్గాం ఉగ్రదాడి వల్లే ఉద్రిక్తతలు ప్రారంభమయ్యాయి. పల్గాహం ఉగ్రదాడికి నిన్న భారత్ సమాధానం చెప్పింది" అని విక్రమ్ మిస్త్రీ చెప్పారు.

# సవాల్ చేస్తే చావుదెబ్బే..



సవాల్ చేయడాలు, కుతంత్రాలు చేస్తూ కపటనాటకాలాడితే చావుదెబ్బ తీస్తామంటూ పాకిస్థాన్ ను హెచ్చరించారు భారత రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్. దేశ సమగ్రతే టాప్ ప్రయారిటీ అని చెప్పిన రాజ్‌నాథ్ "మా సార్వభౌమత్వాన్ని ఎవరు సవాల్ చేయలేరు. ఒక వేళ అలా అనుకుంటే ఊరుకునేది లేదు. దాడులకు ప్రతి దాడులు తప్పవు. దేశ సమగ్రత, భద్రతే మాకు ముఖ్యం. మరిన్ని సైనిక దాడులకు సిద్ధంగా ఉన్నాం." అని రాజ్ నాథ్ సింగ్ పాకిస్థాన్ కు తేల్చి చెప్పారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందన్న ఆయన.. భారతదేశ సహనాన్ని పరీక్షించొద్దని పాక్ కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ప్రారంభించిన ఆపరేషన్ సింధూర్ ఇవాళ(గురువారం) కూడా కొనసాగుతోందని రాజ్ నాథ్ సింగ్ ప్రకటించారు. భారతదేశ సంరక్షణ అన్నింటికంటే ముఖ్యమని ఆయన అన్నారు. పాకిస్తాన్‌పై కచ్చితమైన దాడులు చేసిన భారత సాయుధ దళాలను రాజ్ నాథ్ మరోసారి ప్రశంసించారు. 2014లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రధాని మోదీ చాలా ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టారన్నారు. రక్షణ రంగ ఉత్పత్తి, సాధికారతపై మోదీ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. రక్షణ రంగంలో సార్వభౌమాధికారం ఉండాలని ప్రధాని మోదీ చెప్పేది ఇందుకేనని రాజ్ నాథ్ వెల్లడించారు. భారత్ వద్ద నైపుణ్యం పొందిన సైన్యంతో పాటు బలమైన ఆయుధాలు ఉన్నాయని గుర్తుచేశారు. సైనికులు చూపిన సాహసాలకు దేశం గర్విస్తుందన్నారు. భారత రక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని ప్రధాని మోదీ పదేళ్ల క్రితం చెప్పారని గుర్తుచేశారు. రక్షణ పరికరాల కోసం తీవ్రంగా శ్రమించామన్నారు. నేడు భారత్ ఉత్పత్తి చేస్తున్న రక్షణ పరికరాలు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందాయన్నారు. భారత రక్షణ రంగంలో క్వాలిటీ, క్వాంటిటీని పెంచుతూ వచ్చామన్నారు.

# దేశ సరిహద్దుల్లో హైఅలర్ట్.. సిద్ధంగా క్షిపణులు



ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం క్షిపణులతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. దీంతో ఆ ఉగ్రవాదదేశం ఏవిధంగా స్పందిస్తుందనే విషయమై ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. పాక్ వైపు నుంచి ఎలాంటి దాడులనైనా ఎదుర్కొనేందుకు భారత త్రివిధ దళాలు సర్వం సిద్ధం చేసుకున్నాయి. ఈ క్రమంలో పాకిస్తాన్‌తో సరిహద్దు కలిగి ఉన్న రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాలలో హై అలర్ట్ ప్రకంటించారు. రిహద్దులను మూసివేసి గస్తీని ముమ్మరం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు గుమికూడవద్దని ఆదేశాలు జారీచేశారు. పాకిస్థాన్‌తో రాజస్థాన్ 1037 కిలోమీటర్ల పొడవైన సరిహద్దును కలిగి ఉంది. దీనిని పూర్తిగా మూసివేశారు. ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే స్పాట్‌లోనే కాల్చివేసేలా భద్రతా బలగాలకు ఆదేశాలు జారీచేశారు. మరోవైపు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ హైఅలర్ట్ ప్రకటించింది. ఫైటర్ జెట్స్ ప్రొటోకాల్ నేపథ్యంలో జోధ్‌పూర్, కిషన్‌గఢ్, బికనీర్‌లో విమానాల రాకపోకలపై ఈ నెల 9 వరకు నిషేధం విధించారు. సరిహద్దుల్లో యాంటీ డ్రోన్ వ్యవస్థతోపాటు మిసైల్ డిఫెన్స్ వ్యవస్థను యాక్టివేట్ చేశారు. గంగానగర్ నుంచి రాణా ఆఫ్ కట్ వరకు సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానాలు ఎయిర్ పాట్రోలింగ్ నిర్వహిస్తున్నాయి. ఉద్రిక్తతల నేపథ్యంలో బికనీర్, గంగానగర్, జైసల్మేర్, బర్మేర్‌లో జిల్లాల్లో స్కూళ్లను మూసివేశారు. ప్రస్తుతం జరుగుతున్న పరీక్షలను వాయిదావేశారు. అత్యవసర సేవల్లో ఉండే ఉద్యోగుల సెలవులను రద్దుచేశారు.

# ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంది.. కేంద్రం ప్రకటన



**ఢిల్లీ:** ఆపరేషన్ సిందూర్‌పై అఖిలపక్ష సమావేశం ప్రారంభమైంది. ఆపరేషన్ సిందూర్‌పై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వం. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం జరుగుతోంది. ఈ సమావేశానికి ప్రతిపక్ష పార్టీ నేతలు హాజరయ్యారు. వివిధ రాజకీయ పార్టీలకు ఆపరేషన్ సిందూర్ వివరాలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలియజేశారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ హాజరయ్యారు. ఇక, వైఎస్సార్‌సీపీ తరఫున పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అఖిలపక్ష సమావేశానికి హాజరయ్యారు. అఖిలపక్ష సమావేశంలో భాగంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌లో కనీసం 100 మంది ఉగ్రవాదులు చనిపోయి ఉంటారని అన్నారు. అనంతరం, కేంద్రమంత్రి కిరణ్ రిజుజు మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌ను అన్ని పార్టీలు సమర్థించాయి. కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచాయి. ఆపరేషన్ సిందూర్‌లో సుమారు 100 మంది ఉగ్రవాదులు హతం. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోంది. ప్రస్తుతం కొనసాగుతున్న ఆపరేషన్ వివరాలు ఇవ్వలేం. పాకిస్తాన్ తప్పుడు ప్రచారం చేస్తోంది. అలాంటి ప్రచారాన్ని నమ్మవద్దు' అని చెప్పుకొచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి 'ఆపరేషన్ సిందూర్' పేరిట భారత్ గట్టిగా బదులిచ్చిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ఆపరేషన్ గురించి వివరించేందుకు ప్రభుత్వం తాజాగా అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. దేశమంతా ఐక్యంగా నిలబడాలంటూ ప్రధాని మోదీ ఇచ్చిన సందేశాన్ని వినిపించింది. ఈ భేటీకి ముందు ప్రధాని మోదీ నివాసానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ వచ్చారు. ప్రస్తుత భద్రతా పరిస్థితులను ప్రధానికి వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ పై అఖిలపక్ష నేతలకు వివరిస్తున్న కేంద్రం

పహల్గాం ఉగ్రదాడి తర్వాత అఖిలపక్ష భేటీ జరగడం ఇది రెండోసారి. పార్లమెంట్ ప్రాంగణంలో జరిగిన ఈ భేటీకి కేంద్రం తరఫున మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, ఎస్.జైశంకర్, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. విపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సందీప్ బందోపాధ్యాయ్, టీఆర్ బాలు తదితరులు పాల్గొన్నారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ప్రధాని మోదీ సందేశాన్ని వినిపించారు.

## పాక్ వెబ్ కంటెంట్‌పై కేంద్రం నిషేధం.. తక్షణం అమల్లోకి రావాలని ఆదేశాలు జారీ




**న్యూఢిల్లీ :** పాకిస్తాన్ వెబ్ కంటెంట్‌పై కేంద్రం ప్రభుత్వం నిషేధం విధించింది. దాయాది దేశం పాకిస్తాన్ కేంద్రంగా పని చేస్తున్న ఓటీటీ వేదికల కంటెంట్‌ను నిలిపివేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. దీంతో భారత్‌లో పాక్ వెబ్ సిరీస్‌లు ఆగిపోనున్నాయి. సినిమాలు, పాటలు పాడ్ కాస్ట్ సహా మీడియా కంటెంట్ సేవలన్నీ రద్దు చేయాలన్నారు. వీటన్నింటిని అన్ని రకాల మీడియా కంటెంట్ ప్లాట్ ఫాం నుంచి తొలగించాలని భారత్‌కు చెందిన ఓటీటీ సంస్థలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. జాతీయ భద్రత దృష్ట్యా పాకిస్తాన్ మూలాలున్న ఓటీటీ కంటెంట్, ఓటీటీ వేదికలు, మీడియా స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాంలు, మధ్యవర్తిత్వం ద్వారా అయ్యే ఏ ప్రసారమైనా ఇక పూర్తిగా నిలిపివేస్తున్నాం. పాకిస్తాన్ వెబ్ సిరీస్‌లు, సినిమాలు, పాటలు, పాడ్ కాస్ట్‌లు సహా మీడియా కంటెంట్ ఏదీ ఇక భారత్‌లో అందుబాటులో ఉండదు. సబ్‌స్క్రిప్షన్, సహా ఇతర మార్గాల ద్వారా కంటెంట్ పొందుతున్న వారికీ ఇందులో ఏ మినహాయింపు లేదు. ఓటీటీ వేదికలు పాకిస్తాన్ కంటెంట్‌ను భారత్‌లో స్ట్రీమింగ్ చేయడానికి వీల్లేదు అని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆదేశించింది.

## లాహోర్‌ను వీడండి.. తమ పౌరులకు అమెరికా హెచ్చరిక




పాక్ ఉన్న తమ పౌరులు వెంటనే వెనక్కి వచ్చేయాలని అమెరికా హెచ్చరికలు జారీ చేసింది. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో అగ్రరాజ్యం అమెరికా అప్రమత్తమైంది. ఈ మేరకు పాక్‌లోని తమ పౌరులు, దౌత్యవేత్తలను అప్రమత్తం చేసింది. వెంటనే లాహోర్‌ను వీడి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని ఈ మేరకు లాహోర్‌లోని యూఎస్ ఎంబసీ సూచనలు జారీ చేసింది. లాహోర్‌లో విమానాశ్రయం మూసివేయడంతో దౌత్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అమెరికా సూచించింది. కాగా, మరిన్ని సైనిక దాడులకు సిద్ధంగా ఉన్నామని భారత రక్షణ శాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పష్టం చేశారు. పీవోకేలో ఉగ్ర వాదులను వేటాడుతున్నామని ఆయన తెలిపారు. పాకిస్థాన్ గగనతల రక్షణ వ్యవస్థలే లక్ష్యంగా భారత్ ప్రతీకార దాడులు చేస్తోంది. లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసమైనట్లు తెలుస్తోందని భారత్ ఇప్పటికే వెల్లడించింది. పాకిస్థాన్ మిస్సైళ్లను భారత దళాలు కూల్చివేశాయి. యాంటి మిస్సైల్ సిస్టమ్ ద్వారా పాకిస్థాన్ మిస్సైళ్లను గాల్లోనే భారత్ పేల్చేసింది. ఎస్-400 మిస్సైళ్లను ఉపయోగించి పాక్‌కు భారత్ బుద్ధి చెప్పింది. గత రెండు రోజులుగా భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లతో దాడులకు పాకిస్థాన్ యత్నిస్తుండగా, వీటిని భారత రక్షణ వ్యవస్థలు సమర్థంగా అడ్డుకుంటున్నాయి. ఈ క్రమంలోనే లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ధ్వంసమైనట్లు తెలిసిందని భారత రక్షణశాఖ వెల్లడిచింది.

## భారత్‌తో ఉద్రిక్తతలు.. మనం పాపులం అంటూ జాతీయ అసెంబ్లీలో పాక్ నేత కన్నీరు




భారత్‌తో ఉద్రిక్తతల నడుమ పాక్ సీనియర్ నేత ఒకరు జాతీయ అసెంబ్లీ వేదికగా కన్నీరుమున్నీరయ్యారు. పాక్‌ను దేవుడే కాపాడాలని రోదించారు. పాక్ జాతీయ అసెంబ్లీ సభ్యుడు, మాజీ ఆర్మీ అధికారి మేజర్ తహీర్ ఇక్బాల్ ఆవేదన తాలూకు వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. "మనమందరం బలహీనులం, పాపులం.. మనల్ని అల్లాహ్‌నే కాపాడాలి" అంటూ ఆయన రోదించారు. ఈ ప్రసంగం పూర్వాపరాల వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నప్పటికీ ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. భారత్‌తో ఉద్రిక్తతల నడుమ పాక్ నేతల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోందని అనేక మంది కామెంట్ చేస్తున్నారు. ఏప్రిల్ 22న పహల్గాంలో పాక్ ప్రేరేపిత ఉగ్రమూకల దాడితో భారత్‌లో ఆగ్రహం కట్టలు తెంచుకున్న విషయం తెలిసిందే. ఈ దాడిలో అమాయకులు బలైనందుకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ లాంచ్ చేసింది. బుధవారం రాత్రి సమయంలో మిసైల్, డ్రోన్ దాడులతో ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఆ తరువాత కవ్వింపు చర్యలకు దిగిన పాకిస్థాన్.. భారత్‌లోని పశ్చిమ, ఉత్తర ప్రాంతాల్లో ఆర్టిలరీ, డ్రోన్ దాడులకు ప్రయత్నించింది. అయితే, పాక్ చర్యలకు భారత్ దీటుగా బదులిచ్చింది. ఎస్-400 సుదర్శన్ చక్ర గగనతల రక్షణ వ్యవస్థతో పాక్ యత్నాలను విఫలం చేసింది. అంతేకాకుండా, భారత సాయుధ దళాలు పాక్‌లోని పలు ప్రాంతాల్లో గగనతల రక్షణ వ్యవస్థలను కూడా ధ్వంసం చేశాయి. ప్రస్తుతం సరిహద్దు వెంబడి ఉన్న కుప్వారా, బారాముల్లా, రాజౌరీల్లో పాక్ ఆర్టిలరీ దాడులకు పాల్పడుతోంది.

సూర్య

శుక్రవారం 9 మే 2025

# ఆపరేషన్ సిందూరే మీకు సమాధానం

-మొదటిపేజీ తరువాయి

హెచ్చరికలు జారీ చేశారు. "పాక్ ఉగ్రవాదులు, పాక్ పాలకులు, అంతర్జాతీయ ముఖచిత్రంలో ఉన్న ఏ దేశమైనా సరే ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత సార్వభౌమత్వంపై దాడి చేయాలనుకొని.. భారత్ వైపు కన్నెత్తి చూస్తే ఈ భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లే. భూమ్మీద మీరు నివసించేందుకు అర్హత కోల్పోయినట్లే. ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాలు ఉండొచ్చు. భిన్న సిద్ధాంతాలు ఉండొచ్చు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఉగ్రవాదుల పీచమణిచేందుకు ఏ చర్య తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇదీ భారతీయుల స్ఫూర్తి" అన్నారు.

**ఆపరేషన్ సిందూరే మీకు సమాధానం..**

"బ్రిటిష్ వాళ్ల నుంచి శాంతి ద్వారానే భారత్‌తో పాటు పాక్‌కు కూడా స్వేచ్ఛా వాయువులు అందించి అమరుడయ్యారు మహాత్ముడు. ఆయన ఇచ్చిన చేసిన శాంతియుత పోరాటం వల్లే మనం ఈరోజు స్వేచ్ఛను అనుభవిస్తున్నాం. ఆయన శాంతి సిద్ధాంతాన్ని పుణికి పుచ్చుకున్న భారతీయులు శాంతిని కోరుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తూ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచే దిశగా కొనసాగుతున్నారు. మా శాంతి ఆకాంక్షను చేతగానితనంగా భావించి ఎవరైనా మా భూభాగంలో కాలుమోపి.. మా ఆడబిడ్డల నుదుట సిందూరాన్ని తుడిచేయాలని అనుకుంటే.. ఆపరేషన్ సిందూరే మీకు సమాధానం. ఆపరేషన్ సిందూర్ ద్వారానే మిమ్మల్ని నేలమట్టం చేసే శక్తి మా వీర జవాన్లకు ఉంది. ఆ వీర జవాన్‌లకు 140 కోట్ల భారతీయులు అండగా నిలబడతారని ఈ ర్యాలీ ద్వారా సందేశం ఇవ్వదలచుకున్నాం" అన్నారు.



**సైన్యానికి సంఘీభావంగా హైదరాబాద్‌లో భారీ ర్యాలీ**

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన ఈ ర్యాలీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్డు వరకు కొనసాగింది. జాతీయ జెండాలను చేతబూని ర్యాలీగా ముందుకు సాగారు. సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఈ ర్యాలీలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ విజయశాంతి, సచివాలయ ఉద్యోగులు, మాజీ సైనికాధికారులు, భారీ సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు.

అంతకుముందు గురువారం సాయంత్రం ఈ సంఘీభావ ర్యాలీ సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు సాగింది. అనంతరం పహల్గాం మృతులకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్‌లోని పలువురు మంత్రులు ఘనంగా నివాళులర్పించారు. వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి.. వారి మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు.

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ ప్రతీకార చర్యగా బుధవారం తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. అందులోభాగంగా పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద మూకల స్థావరాలను నేలమట్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ చర్య పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.

# వారికే హైడ్రా అంటే భయం

-మొదటిపేజీ తరువాయి

తీసుకొచ్చినట్లు వెల్లడించారు. సికింద్రాబాద్ బుద్ధభవన్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. "బెంగళూరులో గత ఏడాది వేసవిలో నీటి కరవు వచ్చింది. ముంబయి, చెన్నై వంటి నగరాల్లో వరదలు వస్తే.. 2, 3 అంతస్తుల భవనాలు సైతం మునిగిపోయిన పరిస్థితుల్ని మనం చూశాం. దేశ రాజధాని దిల్లీలో కాలుష్యం పెరిగిపోయి జీవించలేని పరిస్థితి నెలకొంటున్నాయి. ఈ ఉపద్రవం నుంచి గుణపాఠం నేర్చుకోకపోతే నష్టం జరుగుతుంది. అందుకే అలాంటి నగరాల సరసన హైదరాబాద్ చేరకూడదనే ఉద్దేశంతోనే.. ఎవరెన్ని విమర్శలు చేసినా ఆక్రమణలను నియంత్రించదలచుకున్నాం" అన్నారు.



**చెరువులు కనుమరుగైతే.. మనుగడ ఉండదు**

"మన పూర్వీకులు మనకు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలి. చెరువులు కనుమరుగైతే మనకు మనుగడ ఉండదు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న నగరాన్ని కాపాడుకొనేందుకు హైడ్రా ఉపయోగపడుతుంది. మంచి పరిపాలన అందించేందుకు రాజ్యాంగాన్ని 76 ఏళ్లలో రాజ్యాంగాన్ని 100 సార్లకు పైగా సవరించుకున్నాం. నగరాభివృద్ధి కోసం కోసం గత సీఎంలు ఎన్నో చట్టాలు చేశారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు అప్పటి నిజాం సర్కార్‌ను కదిలించింది. కకావికలంగా మారిన హైదరాబాద్‌ను చూసి నాటి నిజాం కన్నీరు పెట్టుకున్నారు. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు మళ్లీ రావొద్దని భావించారు. గొప్ప ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను పిలిపించి హైదరాబాద్‌లో మూసీపై డ్రైనేజీ వ్యవస్థ నిర్మించారు. పాతబస్తీ అంటే.. వెనుకబడిన ప్రాంతంగా పేరు స్థిరపడిపోయింది. ఓల్డ్ సిటీ అంటే.. ఒరిజినల్ సిటీ అని భావించి అభివృద్ధి చేయాలని నిర్ణయించాం" అన్నారు.

**హైడ్రా.. ప్రజల ఆస్తులను రక్షించేది**

"హైడ్రా అంటే.. ఇళ్లు కూల్చేది అన్నట్లుగా కొందరు దుష్ప్రచారం చేశారు. హైడ్రా అంటే ప్రభుత్వ, ప్రజల ఆస్తులను రక్షించేది. చిన్న వర్షం వస్తే.. నగరంలో కాలనీలు మునిగిపోతున్నాయి. పేదల కాలనీలకు వెళ్లే దారులను పెద్దలు ఆక్రమిస్తున్నారు. కబ్జాకు గురైన చెరువులు, నాలాలు, కాలనీల రోడ్లను హైడ్రా రక్షిస్తోంది. వర్షం వస్తే.. రోడ్లపై కూలిన చెట్లను హైడ్రా నిమిషాల్లోనే తొలగిస్తోంది. లేక్‌వ్యూ ఫేస్‌తో చెరువుల పక్కన కొందరు ఫామ్‌హౌస్‌లు, గెస్ట్ హౌస్‌లు నిర్మించుకున్నారు. వాటి నుంచి వ్యర్థాలు, మురుగునీటిని చెరువుల్లోకి వదులుతున్నారు. చెరువులు, నాలాలు ఆక్రమించిన వారికే హైడ్రా అంటే భయం. వరదనీరు ప్రవహించాల్సిన నాలాలపై ఇళ్లు, అపార్టుమెంట్‌లు వెలిశాయి. మూసీ పక్కన పడుకుంటే అక్కడ కష్టాలు ఎలా ఉంటాయో ఆ నేతలకు తెలుస్తాయి" అన్నారు.

**భాజపా చేస్తే ఒప్పు.. మేం చేస్తే తప్పా?**

"మూసీని ప్రక్షాళన చేసి నగరవాసులకు మంచి జీవితం ఇవ్వాలని భావించాం. భాజపా ప్రభుత్వం గంగా నది, యమునా నదిని ప్రక్షాళన చేయలేదా? నదుల ప్రక్షాళన భాజపా చేస్తే ఒప్పు.. మేం చేస్తే తప్పా? మోదీ, యోగి చేస్తే గొప్ప.. తెలంగాణ ప్రజలు చేసుకుంటే తప్పా? మూసీలో ఆక్రమణలు తొలగిస్తే రియల్ ఎస్టేట్ పడిపోతుందని దుష్ప్రచారం చేస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల్లో అభివృద్ధి పనులు చేపడితే దాన్ని కూడా అడ్డుకున్నారు. ఐఎంజీ భారత్ అనే సంస్థ చేతిలో ఉన్న 400 ఎకరాల భూములను మేం కాపాడాం. 400 ఎకరాలు ప్రైవేటు వ్యక్తి చేతుల్లో ఉంటే గత ప్రభుత్వం పదేళ్లు పట్టించుకోలేదు. మా ప్రభుత్వం కోర్టులో పోరాడి 400 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది. ఈ భూముల్లో కంపెనీలు నిర్మిస్తే లక్ష ఉద్యోగాలు వస్తాయని భావించాం. నగరం అభివృద్ధి కాకుండా, కొత్త ఉద్యోగాలు రాకుండా అడ్డుకున్నారు" అని విమర్శించారు.

# రేవంత్ ఫ్రస్టేషన్ దేనికి

**హైదరాబాద్ :** " నన్ను ఎవడూ నమ్మడం లేదు. అప్పులు పుట్టే పరిస్థితి లేదు. చివరికి బ్యాంకులు కూడా దొంగలను చూసినట్టు చూస్తున్నాయి. ఏ ప్రజా పథకం రద్దు చేయాలో మీరే చెప్పండి. వస్తున్నా ఆదాయం పింఛన్లకు, జీతాలకు, పాత అప్పుల వడ్డీలు కట్టడానికే సాలుతోంది"ఇవీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై చేసిన వ్యాఖ్యలు. ఒక రకంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీసినట్టుగా ఆయన ప్రకటించారు.. ఇది రేవంత్ రెడ్డి అనుభవలేమి, కెసిఆర్ చేసిన రుణాలకు ఇది ఒక మచ్చు తునక. అయితే రేవంత్ రెడ్డి పదేపదే కేసీఆర్ వల్లే ఇదంతా అని చెప్తే జనాలు నమ్మే పరిస్థితి లేదు. స్థూలంగా చెప్పాలంటే ఇది రేవంత్ రెడ్డి చేత కానితనానికి నిదర్శనం. "వాస్తవానికి మూడు లక్షల కోట్ల అప్పు ఉందని అప్పుడు చెప్పారు. ఇప్పుడేమో అది 8.5 లక్షల కోర్టుగా కనిపిస్తోందని" రేవంత్ రెడ్డి నిర్వేదం వ్యక్తం చేస్తున్నాడు. ఇది ఒక రకంగా డిబేటబుల్ ప్రశ్న అయినప్పటికీ.. ఎన్నికల సమయంలో అన్ని హామీలు ఇచ్చినప్పుడు రేవంత్ రెడ్డికి తెలంగాణ ఆర్థిక పరిస్థితి గురించి అవగాహన లేదా.. అంటే జనం ఓట్లు వేసిన తర్వాత.. తీరికగా ఇలాంటి సమాధానం చెబుదామని అనుకున్నారా.. జనాన్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఇలా మాట్లాడటం దీనికి సంకేతం.. అసలు ఈ జాబితాలో భారత రాష్ట్ర సమితి.. కాంగ్రెస్ పార్టీ రెండూ ఒకే తానులో ముక్కలు కదా. 2023 ఎన్నికల్లో కేసీఆర్ కూడా ఇలాంటి పథకాలే బొచ్చెడు అమలు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టాడు. పోనీ అధికారంలోకి వస్తే కేసీఆర్ వీటన్నిటిని అమలు చేసేవాడా? తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగోలేదని.. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే సత్తా లేదని రేవంత్ రెడ్డి అంటున్నాడు. ఇదే మాట మీద రేవంత్ రెడ్డి నిలబడి ఉంటాడా.. దాదాపు అసాధ్యం. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీకి కొంతలో కొంత ఆర్థిక సర్దుబాటు ఇచ్చే రాష్ట్రం తెలంగాణ మాత్రమే. కర్ణాటక నుంచి పెద్దగా ఫాయిదా లేదు. హిమాచల్ ప్రదేశ్ నుంచి అంతగా హార్దిక భరోసా ఉండదు. సో ఏతా వాతా చూస్తే రేవంత్ రెడ్డి కంటే ముందు మీనాక్షి నటరాజన్ తెర ముందుకు వస్తుంది.. అధికారులతో భేటీలు పెడుతుంది. అధికారం ముఖ్యం.. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రేవంత్ రెడ్డి ముందు ఒక ఫైల్ పెడుతుంది. చివరికి ప్రభుత్వమే రాజీ పడాలి. సరెండర్ అవ్వాలి. ఎందుకంటే ఉద్యోగులతో ఏ ప్రభుత్వం కూడా యుద్ధాన్ని కోరుకోదు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం భవిష్యత్తులో చేసేది కూడా అదే.తమిళనాడు ముఖ్యమంత్రిగా జయ లలిత ఉన్నప్పుడు.. ప్రభుత్వ ఉద్యోగులకు చుక్కలు చూపించింది. ఉద్యోగులను తన కాళ్ళ మీద పడేవిధంగా చేసుకుంది. అయితే ఈ ఉదంతం రేవంత్ రెడ్డికి తెలియదా? రేవంత్ రెడ్డికి ఎవరూ చెప్పడం లేదా.. ఒకవేళ చెప్పిన రేవంత్ రెడ్డి వినిపించుకునే పరిస్థితి లేదా.. ప్రభుత్వ ఉద్యోగులు అంటే ఈ రాష్ట్రమనే కాదు దేశంలోని అని రాష్ట్రాలకూ ఒకరకంగా వాళ్ళు అల్లుళ్లు. ప్రజలు ఇబ్బంది పడుతున్నప్పటికీ.. లోకం సర్వనాశనమైనా సరే.. రైతులు ఆత్మహత్య చేసుకున్నా.. మిడిల్ క్లాస్ ప్రజలు కన్నీళ్లు పెడుతున్నా.. నిరుద్యోగులు అవస్థలు పడుతున్నా.. జానే దాన్. ఎవడు ఎక్కడికి పోయినా పర్వాలేదు.. మేం చల్లగా ఉంటే చాలు అనుకునే ధోరణి ఉద్యోగులది.. ఇంత స్థాయిలో జీతాలు తీసుకుంటున్నప్పటికీ ఉద్యోగులలో జవాబు దారితనం ఉందా అంటే? వీసమెత్తు కూడా ఉండదు. పైగా ఉద్యోగుల జీతాల కోసమే రాష్ట్రాల ఆదాయంలో పావు వంతు వెళ్తోంది.. అనేక కేసుల్లో పట్టుబడుతున్నప్పటికీ ఉద్యోగ సంఘాల నాయకులు తాము పనితీరు మార్చుకుంటామని.. అవినీతికి పాల్పడమని ఇంతవరకు చెప్పిన దాఖలాలు లేవు. పోనీ ఇప్పుడు నీతి వాక్యాలు వల్లించిన రేవంత్ రెడ్డి ఉద్యోగుల మీద ఎప్పుడైనా దృష్టి సారించాడా? లేదా అవినీతి కేసుల్లో సీరియస్ గా ఎఫర్ట్ పెట్టాడా? ఇంతవరకు ఒక్కరికైనా శిక్ష పడిందా? కనీసం ఒక అవినీతి అధికారైన జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడా.. వందల కోట్లు మింగినా.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టినా.. ఇప్పటికీ అదే డిపార్ట్మెంటల్ ఎంక్వయిరీ పేరుతో కేసుల్ని పక్కదారి మళ్ళి ప్రయత్నమే జరుగుతుంది. చివరికి అవినీతి కేసుల్లో ఇరుక్కుపోయిన ఉద్యోగులను అదే పోస్టులలో నియమించి తరిస్తోంది ఈ ప్రభుత్వం. ప్రక్షాళన పక్కనపెట్టి.. చేయాల్సిన పనులను పక్కనపెట్టి.. నన్ను కోసుకున్నా రూపాయి కూడా లేదని రేవంత్ రెడ్డి చెప్పడం నిజంగా పాలన లేమితనం..

## మందుపాతర పేలి ముగ్గురు పోలీసులు మృతి

**ములుగు :** తెలంగాణలోని ములుగు జిల్లా వాజేడులో మందుపాతర పేలుడు సంభవించింది. మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ముగ్గురు పోలీసులు మృతిచెందగా పలువురికి గాయాలు అయినట్లు సమాచారం. అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కోసం పోలీసులు కూంబింగ్ చేస్తుండగా మందుపాతర పేలినట్లు తెలిసింది. అయితే ఈ విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులు ధ్రువీకరించలేదు. ఆపరేషన్ కర్రెగుట్ట పేరుతో తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని అటవీ ప్రాంతాన్ని పోలీసులు, కేంద్ర బలగాలు జల్లెడపడుతూ తమ ఆధీనంలోకి తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం జరిగిన ఎదురుకాల్పుల్లో 22 మంది మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం రోజువారీ కూంబింగ్ కోసం వెళ్లిన సమయంలో మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలడంతో ముగ్గురు పోలీసులు మృతి చెందినట్లు సమాచారం.

## ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసిన భారత సైన్యానికి సెల్యూట్ : ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి



**పరిగి :** దేశ రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయానికైనా మద్దతు పలుకుతామని పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను అంతమొందించిన భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం పరిగిలోని కొడంగల్ క్రాస్‌రోడ్డులో నిర్వహించిన ప్రదర్శనలో ఎమ్మెల్యే మాట్లాడారు. భారత సైన్యం పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి విజయవంతంగా ఆపరేషన్ పూర్తి చేసినందుకు సైన్యానికి సెల్యూట్ చెప్పారు. భారత దేశ పౌరులను, ఎల్లవేళలా దేశాన్ని కాపాడుతున్న సైన్యం సేవలను ఎప్పటికీ మర్చిపోలేమని అన్నారు. దేశ భద్రత విషయంలో పార్టీలకతీతంగా మద్దతు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి కృష్ణ, నాయకులు లాల్‌క్రిష్ణప్రసాద్, పాలాది శ్రీనివాస్, చిన్న నర్సింలు, విజయకుమార్‌రెడ్డి, హన్మంతు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్‌కి ఇండియన్ ఆర్మీ సరైన గుణపాఠం చెప్పింది

-మొదటిపేజీ తరువాయి

ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడులు విజయవంతంగా పూర్తి చేసిందని అన్నారు. భారత సైన్యం సమర్థవంతంగా శత్రువుల మీద దాడి చేసి భారత సైన్య లక్ష్యాలను పూర్తి చేసి పాకిస్తాన్‌కి సరైన గుణపాఠం చెప్పిందని అన్నారు. మాజీ సైనికుడిగా భారత్ సైన్యానికి మంత్రి ఉత్తమ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారతసైన్యంపై ప్రశంసలు కురిపించారు. ఇవాళ(గురువారం)కోదాడ పట్టణంలో వెంకటేశ్వర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. పట్టణంలో మెరుగైన వైద్యం సేవలు అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. కాగా.. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అవడంతో ఈరోజు(మే8) సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని భారత సైన్యానికి సంఘీభావంగా సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. అయితే, ఆర్మీ సంఘీభావ ర్యాలీ భద్రతపై పోలీసులు సమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రతను అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్ పర్యవేక్షిస్తున్నారు. సెక్రటేరియట్ నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకు సంఘీభావ ర్యాలీ చేయనున్నారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు, అధికారులు, పోలీసులు పాల్గొననున్నారు. సంఘీభావ ర్యాలీలో యువత పెద్ద ఎత్తున హాజరుకావాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## వేసవి ఎండల్లో అకాల వానలు.. ఎందుకీ వైపరీత్యం..

**హైదరాబాద్ :** వేసవి కాలంలో, ముఖ్యంగా మే నెలలో, తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు 42?45 డిగ్రీల సెల్సియస్‌కు చేరుతాయి. అయితే, ఈ సంవత్సరం వాతావరణంలో ఆకస్మిక మార్పులు కనిపిస్తున్నాయి. విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం ప్రకారం, ఈ అసాధారణ వర్షాలకు ఆరు ప్రధాన కారణాలు ఉన్నాయి.

**ఉపరితల ద్రోణులు, ఆవర్తనాలు:**

ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, బంగాళాఖాతం ప్రాంతాల్లో ఏర్పడే ఉపరితల ద్రోణులు తెలుగు రాష్ట్రాల్లో ఈదురు గాలులు, వర్షాలకు కారణమవుతున్నాయి.

అల్పపీడన ప్రభావం: బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనాలు ఆకస్మిక వర్షాలు, పిడుగులను తెస్తున్నాయి.

అధిక ఉష్ణోగ్రతలు: అధిక ఉష్ణోగ్రతలు సాయంత్రం వేళల్లో వాతావరణ అస్థిరతను సృష్టించి, వర్షాలకు దారితీస్తున్నాయి.

స్థానిక వాతావరణ అస్థిరత: సముద్రం నుంచి వచ్చే తేమ వాయువులు, ఉష్ణోగ్రతల వ్యత్యాసాలు స్థానికంగా వర్షాలను ప్రేరేపిస్తున్నాయి.

సముద్ర ఉష్ణోగ్రతల పెరుగుదల: బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం తేమ స్థాయిలను పెంచి, వర్షాలకు కారణమవుతోంది.

అర్బన్ హీట్ ఐలాండ్ ఎఫెక్ట్: హైదరాబాద్, విశాఖపట్టణం వంటి నగరాల్లో పట్టణీకరణ వల్ల ఉష్ణోగ్రతలు పెరిగి, సాయంత్రం వర్షాలు కురుస్తున్నాయి.

అకాల వర్షాల ప్రభావం..

ఈ ఆకస్మిక వర్షాలు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర ప్రభావం చూపాయి. ఆంధ్రప్రదేశ్‌లో పిడుగులు, ఈదురు గాలుల కారణంగా 8 మంది మరణించారు, వీరిలో తిరుపతి, ప్రకాశం, బాపట్ల, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో బాధితులు ఉన్నారు. తెలంగాణలో భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి.

పంట నష్టం: మామిడి, అరటి, బొప్పాయి, వరి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నూజివీడులో 100 ఎకరాలకు పైగా మామిడి పంట నష్టపోగా, చిత్తూరు జిల్లాలో వర్షాలు, గాలులు మామిడి రైతులకు నష్టం కలిగించాయి. తెలంగాణలో 25,000 ఎకరాల్లో పంట నష్టం సంభవించినట్లు అధికారులు అంచనా వేశారు.

ధాన్యం నష్టం: కొనుగోలు కేంద్రాల్లో ఉన్న 5,000 టన్నుల ధాన్యం తడిసి నాశనమైంది.

మౌలిక సదుపాయాల నష్టం: తెలంగాణలో చర్లపల్లి రైల్వే స్టేషన్, సిద్ధిపేటలోని టోల్ గేట్ పైకప్పులు గాలులకు దెబ్బతిన్నాయి.

**ప్రాంతాల వారీగా వర్షాల తీవ్రత**

ఆంధ్రప్రదేశ్: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యాయి. కాకినాడలో మే 4న 100.5 మి.మీ. వర్షపాతం రికార్డయింది. ప్రకాశం, కృష్ణా, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. తెలంగాణ: ఖమ్మం, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. హైదరాబాద్‌లో సాయంత్రం వేళల్లో తేలికపాటి వర్షాలు, ఉదయం 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## సంపాదకీయం

# ఉదార జాతీయవాది

స్వాతంత్ర్య సమరంలో తెరముందు కనిపించి, పోరాట యోధులుగా, త్యాగధనులుగా, ప్రజానాయకులుగా చరిత్రపుటలకు ఎక్కినవారు కొందరైతే, సమర నేపథ్యంలో తెర వెనుక నిశ్శబ్దంగా కార్యకలాపాలు సాగించిన వారెందరో. లక్ష్యం ఒకటే స్వాతంత్ర్య సాధన. మార్గాలు, కార్యాచరణ మార్గాలు వేరు. స్వాతంత్ర్య సమరంలో నిరంతరం కదలాడుతూ, గాంధీజీ, నేతాజీ, తిలక్, లాలాలజపతి రాయ్, టంగుటూరి ప్రకాశం లాంటి యోధులు ముందు వరుసలో ఉంటే, నిశ్శబ్దంగా, నిర్మాణాత్మకంగా, ఆచరణాత్మకంగా ఉద్యమాలకు ఊపిరిపోసి, లక్ష్య సాధనలో తమ జీవితాల్ని జాతికి ధారపోసి, తెర వెనుక నిలిచిన వారెందరో... అలాంటి తెర వెనుక కార్యసాధకులలో అగ్రగణ్యులు గోపాలకృష్ణ గోఖలే. ఆయన ఆంగ్లంలో నిష్ణాతుడవడమే మాకుండా పాశ్చాత్య రాజకీయాలను అవగాహన చేసుకున్నారు. పాశ్చాత్య తత్వ శాస్త్రాన్నీ ఆకళింపు చేసుకున్నారు. భారతీయ, పాశ్చాత్య సంస్కృతుల మధ్య సమన్వయకర్తగా నిలిచిన గోపాలకృష్ణ గోఖలేను అటు శ్వేత జాతి పాలకులు, ఇటు దేశీయ అధిక సంఖ్యాక నేతలు విశ్వసించారు. అలాంటి భిన్న వ్యక్తిత్వ కారణంగానే గాంధీ, ముహమ్మద్ అలీజిన్నా లాంటి వారిని ఆకట్టుకొని, వారిని తమ రాజకీయ 'గురువు'గా భావించేలా చేసింది. గోపాలకృష్ణ గోఖలే (మే 9, 1866 – ఫిబ్రవరి 19, 1915) మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లాలోని కోట్లుక్‌లో 1886 మే 9న ఒక సాంప్రదాయిక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. విశ్వవిద్యాలయ స్థాయి విద్యను అభ్యసించిన తొలితరం భారతీయులలో ఆయన ఒకరు. జస్టిస్ రణడే శిష్యరికంలో భారతీయ అర్థశాస్త్రాన్ని అభ్యసించి, పూనాలోని ఫెర్గ్యూసన్ కళాశాలలో చరిత్ర, రాజకీయార్థ శాస్త్ర ఆచార్యునిగా చేరారు. తరువాత ఆ కళాశాల ప్రిన్సిపాల్ అయ్యారు. ఆ సమయంలోనే ఆయన పదవికి రాజీనామా చేసి భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరారు. 1900 సంవత్సరంలో బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన గోఖలేకి అక్కడ ఫిరోజ్‌షా మెహతా సహచర్యం లభించింది. 1902 లో వైస్రాయ్ కౌన్సిల్ సభ్యులయ్యారు. ఆ సమయంలో అస్తవ్యస్తతమై ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ గురించి గోఖలే ఉపన్యసించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. ఆయనలోని ఆర్థిక వేత్తను ప్రపంచానికి పరిచయం చేసింది. 1905 లో బెనారస్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశాల్లో అధ్యక్షుడిగా ఎన్నికైనపుడు గోఖలే చేసిన ప్రసంగం నేటికీ అత్యుత్తమ ప్రసంగాలలో ఒకటిగా కీర్తించ బడుతోంది. 1902 నుంచి 1915లో మరణించే వరకు భారత శాసన మండలి సభ్యుడిగా ఉన్నారు. గొప్ప విద్యావేత్తగాను, పార్లమెంటేరియన్ గాను ఘనమైన చరిత్ర ఉంది. 1905లో సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీని ఏర్పాటుచేశాడు. బ్రిటీష్ వారి విధానాలను తీవ్రంగా వ్యతిరేకించకున్ననూ భారతీయులలో జాతీయతా భావాన్ని పెంపొందించ డానికి విశేష కృషిచేశారు. విదేశాలలో వున్న భారతీయుల హక్కుల సాధన పట్ల శ్రద్ధ క్రమంలో, దక్షిణాఫ్రికాలో భారతీయుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించిన గాంధీ పరిచయం అయ్యారు. అలా వారి పరిచయం గురుశిష్యుల బంధంగా అభివృద్ధి చెందింది. భారతదేశంలో రాజ్యాంగ సంస్కరణల ప్రక్రియకు ఊతం అందించిన మాంటెగ్ చెమ్స్‌ఫర్డ్ చట్ట రూపకల్పనలో, బెంగాల్ విభజన జరిగిన సందర్భంలో, భారత జాతీయ కాంగ్రెస్ చరిత్రలో, బ్రిటిష్ ఇండియా చరిత్రలో గోఖలే పాత్ర ఎన్నదగినది. (1905) కాశీలో జరిగిన కాంగ్రెస్ వార్షిక సభలలో విదేశీ వస్తు బహిష్కరణ వంటి కీలక నిర్ణయం తీసుకున్న సభలకు అధ్యక్షునిగా గోఖలే ఉండడం గమనార్హం. బ్రిటిష్ పాలనకు విధేయత చూపిస్తూ దేశ వ్యవహారాలను నడిపించడంలో ఆయన మితవాదిగా ముద్ర వేసుకున్న నేపథ్యం. సైద్ధాంతిక భేదాలు ఉన్నా, గోఖలే తన ప్రత్యర్థులతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించారు. బొంబాయిలో, గోఖలే... బ్రిటిష్ ప్రభుత్వ కఠినమైన భూ ఆదాయ విధానాలను వ్యతిరేకించారు. ఉచిత మరియు నిర్బంధ ప్రాథమిక విద్యను సమర్థించారు. అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడటా నికి వెనకాడలేదు. గోఖలే సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ ని స్థాపించారు. గోఖలే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పొలిటిక్స్ అండ్ ఎకనామిక్స్ (గోఖలే ఇన్‌స్టిట్యూట్ అనే పేరుతో ప్రసిద్ధి). భారత్ లో ప్రాచీన ఆర్థికశాస్త్ర విద్యాలయం. ఇది మహారాష్ట్ర పుణె లోని జింఖానా ప్రాంతంలో సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ వారి ఆర్థిక సహాయముతో స్థాపించబడిన విద్యాలయం. నేటికినీ సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ వారే ఈ విద్యాలయానికి ట్రస్టీలు. గోఖలే పిలుపు మేరకే గాంధీజీ 1915లో దక్షిణాఫ్రికాను వీడి శాశ్వతంగా భారత దేశానికి వచ్చారు. పలువురిని ప్రభావితం చేసిన గోపాల కృష్ణ గోఖలే గాంధీజీ వచ్చిన దాదాపు నెల రోజులకే ఫిబ్రవరి 19, 1915న గోఖలే తుదిశ్వాస విడిచారు.

# వియత్నాం విజయానికి స్ఫూర్తి

ప్రపంచంలో అగ్రరాజ్యమైన అమెరికాతో 20 ఏళ్లు పోరాటం చేసి, ఎదురే లేదనుకుని విర్రవీగిన అమెరికా మెడలు వంచి విజయం సాధించిన దేశం వియత్నాం. అమెరికాపై సాధించిన విజయం తర్వాత వియత్నాం అధ్యక్షుడిని ఒక విలేకరి ఇలా ప్రశ్నించాడు. "మీరు అమెరికాను ఎలా ఓడించారో ఎవరికీ అంతుబట్టడం లేదు" అని. ఆ విలేకరి అడిగిన ప్రశ్నకు వియత్నాం అధ్యక్షుడు చెప్పిన సమాధానం... "శక్తివతంమైన అమెరికాను ఓడించడానికి నేను గొప్ప దేశభక్తిగల భారతీయ రాజు చరిత్రను చదివాను.... ఆయన జీవితం నుంచి ప్రేరణ పొంది యుద్ధనీతి, ప్రయోగాలతో విజయం సాధించాం" అని అన్నాడు. ఎవరా భారతీయ రాజు? అని విలేకరి అడిగితే వియత్నాం అధ్యక్షుడు లేచి నిలబడి ఆయనే రాజస్థాన్‌లోని "మేవాడ్ వీరుడు మహారాజు రాణా ప్రతాప్ సింగ్" అని గర్వంగా ప్రకటించాడు. మహారాణా ప్రతాప్ సింగ్ పేరు చెప్పేటప్పుడు అతడి కళ్లల్లో వీరత్వం తొణికిస లాడింది. "అలాంటి రాజు మా దేశంలో జన్మించి ఉంటే మేము ఈ ప్రపంచాన్నే జయించే వారమని" అన్నాడు. కాలక్రమంలో వియత్నాం అధ్యక్షుడు చనిపోయిన తర్వాత అతడి సమాధి మీద "ఇది మహారాణా ప్రతాప్ యొక్క శిష్యుడిదని" రాశారు. కొన్నేళ్లకు వియత్నాం విదేశాంగమంత్రి భారత పర్యటనకి రావడం జరిగింది. దేశంలోని గొప్పవారికి శ్రద్ధాంజలి ఘటించడానికి ఆయనకు మొదట గాంధీ సమాధి చూపించారు. ఆ తర్వాత ఎర్రకోట ఇలా చూపించే టప్పుడు... వియత్నాం మంత్రి మహారాణా ప్రతాప్ సమాధి ఎక్కడ? అని ప్రశ్నించాడు. ఆ మంత్రి ప్రశ్నకు ఆశ్చర్య పోయిన భారత అధికారి ఉదయపూర్‌లో ఉందని తెలిపాడు. ఆయన ఉదయ్‌పూర్ వెళ్లి సమాధిని దర్శించి, అక్కడ నుంచి "పిడికిడు మట్టిని" తీసుకొని తన బ్యాగ్‌లో వేసుకున్నాడు. దీన్ని గమనించిన భారత అధికారి మట్టిని బ్యాగ్‌లో ఎందుకు పెట్టు కున్నారని అడిగాడు.... ఇదే మట్టి దేశ భక్తులైన వీర పుత్రులకు జన్మనిచ్చింది... అందుకే దీన్ని తీసుకెళ్లి మాదేశం మట్టిలో కలుపుతాను. ఇలాంటి రాజు ప్రేరణతో అక్కడ కూడా దేశభక్తులు జన్మిస్తారని.... మహారాణా ఈ దేశమే కాదు ప్రపంచం గర్వించదగ్గ రాజని" అన్నాడు. రాజపుత్ర వీరుడు మహారాణా ప్రతాప్ 1540 మే 9 (జ్యేష్ఠ శుక్ల తదియ) రాజస్థాన్‌లోని కుంబల్‌లో జన్మించాడు. 1568లో మేవాడ్ పాలకుడిగా బాధ్యతలు చేపట్టిన మహారాణా 1597 వరకు పరిపాలించాడు. గొప్ప చక్రవర్తిగా చరిత్రకారులు పేర్కొన్న అక్బర్ ఆ సమయంలో ఢిల్లీ సింహాసనాన్ని పాలిస్తున్నాడు. స్వాతంత్రం, ఆత్మ గౌరవం కోసం నిరంతరం మొఘులులతో పోరాటం చేస్తూ రాణా ప్రతాప్ ఏనాడు తల వంచలేదు. మహారాణా ప్రతాప్ ఒకసారి తలదించి, తన కాళ్లమీద పడితే సగం హిందూస్థాన్‌కు రాజును చేస్తానని అక్బర్ ప్రతిపాదిస్తే,



దాన్ని తుచ్ఛమైందిగా తిరస్కరించాడు. ఒకసారి భారత్ పర్యటన కోసం అబ్రహాం లింకన్ సిద్ధమవు తుండగా తన తల్లిని తిరిగి వచ్చే టప్పుడు ఏమి తీసుకు రావాలని అడిగాడు. దానికి ఆమె రాజస్థాన్‌లోని "మేవాడ్ నుంచి పిడికెడు మట్టి తీసుకురా", అక్కడి రాజు ఎంత విశ్వస పాత్రుడిగా ఉండే వాడంటే సగం దేశాన్ని ఇస్తామని ప్రలోభపెట్టినా తన మాతృ భూమినే కోరుకున్నాడు, కానీ స్వార్థం చూప లేదని చెప్పిందట. అయితే కొన్ని కారణాల రీత్యా అతని పర్యటన రద్దయ్యింది. ఈ విషయాలు "బుక్ ఆఫ్ ప్రెసిడెంట్ యుఎస్ఏ"లో పేర్కొన్నారు. మహారాణా ప్రతాప్ 7 అడుగుల ఎత్తు ఉండేవాడు. 235 కిలోల బరువున్న మహారాణా యుద్ధ సామగ్రి ఉదయపూర్ ప్యాలెస్‌లో భద్రపరచ బడింది. భాలా (ఈటె) మాత్రమే 35 కిలోల బరువు ఉంటుంది. అల్ బరౌని అనే రచయిత మహారాణా ప్రతాప్ దగ్గర ఉన్న "రాంప్రసాద్" అనే ఏనుగు గురించి తన పుస్తకంలో రాశాడు. మేవాడ్ మీద యుద్ధం చేసేటప్పుడు మహారాణా ప్రతాప్ తోపాటు అయన ఏనుగు రాంప్రసాద్‌ను కూడా బంధిగా పట్టుకుంటే సరిపోతుందని అక్బర్ తన సైన్యంతో అన్నాడు. రాంప్రసాద్ మొఘులకు చెందిన 13 ఏనుగులను హత మార్చింది. అలాగే దాన్ని బంధించడానికి 7 పెద్ద ఏనుగుల మీద 14 మంది నైపుణ్యం కలిగిన మావటిలు చక్రవ్యూహం పన్నారని అల్ బరౌని తన రచనలో పేర్కొన్నాడు. బంధించిన రాంప్రసాద్‌ను అక్బర్ ముందు నిలబెడితే దానికి "పీర్ ప్రసాద్" అని నామకరణం చేశాడు. అయితే ఆ ఏనుగు 18 రోజుల వరకు మంచి నీళ్లు కూడా ముట్టు కోకుండా ప్రాణాలు కోల్పోయింది. తర్వాత ఈ దృశ్యాన్ని చూసిన అక్బర్ ఈ ఏనుగునే వంచలేక పోయాను... మహారాణాను ఎలా వంచగలుగుతా అని అన్నాడట. మహా రాణా ప్రతాప్ సింహ్ చనిపోయాక అక్బర్ కూడా కన్నీళ్లు పెట్టుకున్నట్లు చరిత్ర కారులు పేర్కొన్నారు. రాణా గుర్రం అయిన "చేతక్" మహారాణాను మోస్తూ, 26 అడుగుల కందకం మీద నుంచి దూకి అది దాటిన తరువాత చనిపోయింది. అంతకంటే ముందే దానికి ముందు కాలు విరిగి ఉన్నప్పటికి ఆ కందకాన్ని దుమికింది. అది ఎక్కడైతే చనిపోయిందో, అదే ప్రదేశంలో దాని గౌరవార్ధం చేతక్ మందిరం కట్టారు. చేతక్ ఎంత బలమైనదంటే తన ఎదుట ఏనుగుమీద ఉన్న సైనికుణ్ణి అందు కోవటానికి అంత ఎత్తులో గాలిలో ఎగిరేది. అంతటి శక్తి కలిగినది కనుకే చేతక్ పేరును ద్విచక్ర వాహనానికి పెట్టడం గమనార్హం. హల్ది ఘాట్ యుద్ధం జరిగి 300 సంవత్సరాల తరువాత కూడా అక్కడి నేలలో కత్తులు లభించాయి. చివరి సారిగా 1985 లో ఒక ఆయుదం దొరికింది. "ఒంటరిగా, మరే రాజపుత్ర రాజ్యాల మద్దతూ లేకుండా మొగలు సామ్రాజ్యాన్ని ధిక్కరించిన రాణా ప్రతాప్ శౌర్యం, రాజపుత్ర శౌర్య ప్రతాపాలను, వారి ఆత్మ గౌరవాన్నీ, వారి విలువలనూ వివరించే గొప్ప గాథ. రాణా ప్రతాప్ అవలంబించిన యుద్ధ తంత్రాన్ని ఆ తరువాత మాలిక్ అంబర్, ఛత్రపతి శివాజీలు కూడా అనుసరించారని", చారిత్రికుడు సతీష్ చంద్ర పేర్కొన్నాడు.

# నిషేధానికి గురైన తొలి తెలుగు చిత్రం 'రైతుబిడ్డ'


తెలుగు సినిమా చరిత్రలో ప్రభుత్వం ఆంక్షలకు, నిషేధానికి గురైన మొట్ట మొదటి చిత్రం 'రైతుబిడ్డ'. ఆ రోజుల్లో జమీందారీ వ్యవస్థకూ, విధానాలకూ వ్యతిరేకంగా ఈ చిత్రం చేయడం ఒక రకంగా పెద్ద సాహసమే. ఈ చిత్రంలో జమీందార్ల దౌర్జన్యాలను కళ్ళకు కట్టినట్టుగా చూపించారు గూడవల్లి రామబ్రహ్మం. ఆనాటి జమీందారీ గ్రామాలలో సన్న కారు రైతులు అనుభవిస్తున్న కడ గండ్లను, జమీందారుల అకృత్యాలను, ఈ సినిమాలో కళ్లకు కట్టినట్టుగా చిత్రీకరించాల ని, ఈ విషయంలో ఎలాంటి అవాంతరాలు ఎదురైనా తట్టుకుని నిలబడాలని రామబ్రహ్మం ధృఢ నిశ్చయం చేసు కున్నారు. ఈ వాస్తవాన్ని జీర్ణించు కోలేని జమీందారులు ఆగ్రహించి, ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి చివరికి ఆయా జమీందార్ల ప్రోద్బలంతో నిషేధింప చేశారు. బొబ్బిలి రాజా, వెంకటగిరి రాజా సినిమా నిర్మాత మీద పరువు నష్టం దావా వేస్తామని బెదిరించారు. తెలుగు చలన చిత్రాల్లోని కథా గమనానికి కొత్త స్ఫూర్తినిచ్చిన ఈ చిత్రంను లక్ష రూపాయలకు పైగా వ్యయంతో మద్రాసులోని ఎం.పి.పి.సి. స్టూడియో ప్రాంతంలో నిర్మించి 27–8–1939న విడుదల చేశారు. 'గూడవల్లి రామబ్రహ్మం... 'దున్నే వాడిదే భూమి', 'జమీందారీ విధానాలు పోవాలి' లాంటి అంశాలను ప్రాతిపదికగా చేసుకుని 'రైతుబిడ్డ' కథ సిద్ధం చేశారు. తాపీ ధర్మారావు నాయుడు, త్రిపురనేని గోపీచంద్ తో కలిసి 'రైతుబిడ్డ'కు మాటలు రాశారు. కొన్ని పాటలను తాపీ ధర్మారావు, సముద్రాల



రాఘవాచార్య రాశారు. మల్లాది విశ్వనాథ కవిరాజు హాస్య సంభాషణలు సమ కుర్చారు. అప్పటికే రైతు ఉద్యమం మీద పాటలు రాసిన కొసరాజు రాఘవయ్య చౌదరిని రైతు ప్రతినిధి రామిరెడ్డి పాత్రకు ఎంపిక చేశారు. ప్రముఖ రైతు ఉద్యమ నాయకులు, నెల్లూరు. "జమీన్ రైతు' వార పత్రిక స్థాపకులు నెల్లూరు వెంకట్రామా నాయుడు గేయాలను, తుమ్మల సీతా రామమూర్తి పద్యాలను కూడా ఈ చిత్రంలో రామబ్రహ్మం వినియోగించు కున్నారు. కథానాయకుడైన రైతు పెద్ద నర్సిరెడ్డి పాత్రకు బళ్ళారి రాఘవను ఎంపిక చేసుకున్నారు. ఆయన భార్య పాత్రకు ప్రముఖ రంగస్థల నటి కొమ్మూరి పద్మావతి దేవి ఎంపికయ్యారు. ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు సోదరుని కుమార్తె 14 ఏళ్ల టంగుటూరి సూర్య కుమారిని రైతు కుమార్తె పాత్రకు తీసుకున్నారు. 1939 ఆగస్టు 27న 'రైతుబిడ్డ' ఆంధ్ర దేశంలో 11 కేంద్రాల్లో విడుదలైంది. అంతకు ముందే ఆ చిత్ర ప్రదర్శనను ఆపు చేయిం చాలని కొంత మంది జమీందార్లు న్యాయస్థానం ద్వారా 'స్టే ఆర్డర్' జారీ చేయించారు. కానీ, అప్పటికే సెన్సార్ బోర్డు వారు ఆ సినిమా ప్రదర్శనకు అనుమతి ఇవ్వడంతో సినిమా విడుదలకు ఎలాంటి ఇబ్బందీ కలగలేదు. వెంకటగిరి జమీందార్లు. "రైతుబిడ్డ' చిత్రం ప్రింట్లు కొన్నింటిని తగలబెట్టించి ప్రదర్శనలను ఆపు చేయించడానికి ప్రయత్నించ డంతో అల్లర్లు చోటు చేసు కున్నాయి. జమీందారీ వ్యవస్థలను రద్దు చేయాలని ప్రభుత్వం బిల్లు పెట్టిన కొన్నేళ్లకు ముందే రామబ్రహ్మం 'రైతు బిడ్డ'ను తీసి దర్శకుడిగా తానెంత ముందు చూపు గల వాడినో నిరూపించు కున్నారు. అందుకే మదరాసు అసెంబ్లీలో టంగుటూరి ప్రకాశంగా బిల్లు ప్రవేశ పెట్టడానికి 'రైతు బిడ్డ' సినిమా ఎంత గానో తోడ్పడిందని అప్పట్లో చెప్పుకునేవారు. 'మాలపిల్ల' సినిమాతో తెలుగు సినిమా సంగీతాన్ని ఒక మలుపు తిప్పిన భీమవరపు నరసింహారావు 'రైతుబిడ్డ'తో మరోసారి తన సత్తా చాటుకున్నారు. అలాగే జమీందారు అనుచరుడిగా రైతులను పీడించే ఖాసా సుబ్బన్న పాత్రలో ఆయన నటించారు. కొసరాజు పాటలు రాసి, నటుడుగా కూడా ఆయనకు తన పాత్రకు సంబంధించిన పాటలను తానే పాడుకున్నారు. బళ్లారి రాఘవ కీర్తిని మరింత పెంచింది ఈ సినిమా. ప్రసిద్ధ నృత్య దర్శకుడు వేదాంతం రాఘవయ్య ఈ చిత్రానికి నృత్య సారథ్యం వహించడమే కాక, దశావతార నృత్య సన్నివేశంలో నటించారు కూడా. గూడవల్లి రామబ్రహ్మం కూడా ఈ చిత్రంలో పత్రికా సంపాదకునిగా నటించారు. ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ మాగోఖలే ఈ సినిమా ద్వారానే ప్రవేశించారు. మద్రాసు ప్రావిన్స్ ప్రధాన మంత్రిగా వున్న (1930–32) బొల్లిని ముని స్వామి నాయుడికి ఈ చిత్రాన్ని అంకిత మిచ్చారు. ఆయన రైతు పరిరక్షణకు తనవంతు సహాయ సహకారాలు అంద జేశారు. కొమ్మూరి పద్మావతీదేవి చెన్నై లో 1970 మే 9 తేదీన పరమపదించారు.

# ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు



రథోత్సవంలో పాల్గొన్న మందుముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,మే 08 (సూర్యరేఖ)** ఉప్పల్ లో వాసవి మాత జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం చేపట్టిన కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్లోని రామాలయంలో వద్ద బుధవారం రాత్రి నిర్వహించిన రథోత్సవంలో ఉప్పల్ ఆర్య వైశ్య సంఘం నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ రథోత్సవం ఉప్పల్ సాత్ స్వరూప్ నగర్ లోని కన్యకా పరమేశ్వరి దేవాలయం వరకు కొనసాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిక్కుమళ్ళ రమేష్ గుప్త,బిక్కుమళ్ళ అశోక్ గుప్త,బిక్కుమల్ల సుధాకర్ గుప్త,బిక్కుమళ్ళ దయా నంద్ గుప్త బిక్కుమల్ల రవి గుప్త,బిక్కుమల్ల సంతోష్ గుప్తా బిక్కుమల్ల జగన్ గుప్త బిక్కుమాల సంతోష్ గుప్త పాలడుగు సంతోష్ దాల్బా రాకేష్, రేణిగుంట కిరణ్,హరి గుప్త,నరేష్ గుప్త,ఉప్పు శంకర్ గుప్తా శ్రావణ గుప్త శ్రీకాంత్ గుప్త మహేష్ గుప్త, ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి టిడిపి అధ్యక్షుడిగా టి.మణిరాంసింగ్ ఎన్నిక





తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ వారికే పదవులు..
సీనియర్,జూనియర్ అనేవి చెప్పుకోవడానికి తప్ప ఉపయోగముండదు.

**బెల్లంపల్లి,మే08 (సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నూతన మండల కమిటీలను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు వాసాల సంపత్ ఓరగంటి భార్గవరామ్,ల ఆధ్వర్యంలో కమిటీలను ఎన్నుకున్నారు. పరిశీలకులు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీలో కష్టపడే వారికే పదవులు దక్కుతాయని సీనియర్ జూనియర్ అని చెప్పుకుంటూ తిరిగితే ప్రయోజనం ఉండదని అన్నారు. వెనకటి కాలం వెనుకనే పోయిందని ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లాలంటే అను నిత్యం కష్టపడుతూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రజలలో మమేకం కావాలి తప్ప పార్టీ పేరు చెప్పుకొని తిరగడం సమంజసం కాదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆలయన్స్ కాబట్టి తెలంగాణ రాష్ట్రానికి అదనపు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామన్నారు. వివిధ మండలాల అధ్యక్షుల పేర్లు బెల్లంపల్లి మణిరాం సింగ్ ప్రధాన కార్యదర్శి జీవరత్నం కోశాధికారి అంబాల మహేందర్,తాండూరు మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు మల్లేష్ కోశాధికారి బీర్కూరు శ్రీనివాస్,నేన్నెలా మండల అధ్యక్షులు ఠాకూర్ గణేష్ సింగ్,ఉపాధ్యక్షులు శంకర్,కోశాధికారి రాములు,బెల్లంపల్లి రూరల్ అధ్యక్షులు గద్దల నారాయణ కాసిపేట మండల్ సోగాలసాగర్, కన్నెపెల్లి మండల అధ్యక్షులు గోమాస పోషమల్లు లను అధికారికంగా ధ్రువీకరించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రాష్ట్ర శిక్షణా తరగతులను వినియోగించుకోవాలి

మంచిర్యాలలో 10,11 తేదీల్లో తరగతులు

**బెల్లంపల్లి,మే08(సూర్యరేఖ)** మంచిర్యాలలో ఈ నెల 10,11తేదీల్లో న్యాయవాదులకు రాష్ట్ర స్థాయి వృత్తి నైపుణ్య శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల ఏమాజి తెలిపారు. మంచిర్యాలలోనీ సుచిత్ర ఇన్ హొటల్లో రెండు రోజుల పాటు తరగతులు జరుగుతాయని అన్నారు. చట్టాల్లో వస్తున్న మార్పులు,కొత్త చట్టాలు,వృత్తిలో న్యాయవాదులు రాణించడానికి అనుభవజ్ఞులైన జడ్జీలు,సీనియర్ న్యాయవాదులు తరగతులు బోధిస్తారని వివరించారు. న్యాయవాదులకు భోజన, వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ తరగతులను న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ,ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారథి తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఇతర సమాచారం కోసం సెల్ నెంబర్ 9866240402 లో సంప్రదించాలని కోరారు.





## జలమండలి మేనేజర్ తో కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ సమీక్ష..

టెండర్లు పూర్తయిన పనులను వెంటనే ప్రారంభించాలి..



**ఉప్పల్,మే 08 (సూర్యరేఖ)**నాచారం డివిజన్లోని డ్రైనేజీలు,మంచినీటి సరఫరాకు సంబంధించిన అంశాలపై జలమండలి మేనేజర్ సిరాజ్ తో కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. టెండర్లు పూర్తయిన పనులు త్వరితగతిన ప్రారంభమయ్యేలా చూడాలని సూచించారు.కొత్తగా చేపట్టాల్సిన పనులకు సంబంధించి ప్రతిపాదనలను వారి దృష్టికి తీసుకెళ్లారు.అన్నపూర్ణ కాలనీలో ప్రజా సమస్యలతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు.తక్షణమే ప్రజా సమస్యను పరిష్కరించాల్సిందిగా కార్పొరేటర్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారాసా నాయకులు సాయి జన్ శేఖర్,సివరేజ్ సూపర్వైజర్ రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ తొలి శాసనసభ్యులు బండారి రాజిరెడ్డికి ఘనంగా నివాళులర్పించిన బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్,మే 08(సూర్యరేఖ)** ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కాప్రా మున్సిపల్ మాజీ చైర్మన్,ఉప్పల్ శాసనసభ నియోజకవర్గ తొలి శాసనసభ్యుడు,టిటిడి బోర్డు మాజీ సభ్యుడు బండారి రాజిరెడ్డి పార్థివ దేహానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బన్నాల మాట్లాడుతూ. బండారి రాజిరెడ్డి అకాల మరణం ఉప్పల్ నియోజకవర్గం ప్రజలకు తీరని లోటని,అందరినీ ఎంతో ఆప్యాయంగా పలకరించే మంచి మనసున్న మనిషి అని తెలిపారు.రాజకీయ నాయకులకు నైతిక విలువలతో కూడి ఉన్న స్వభావం ఉండాలని,నిస్వార్థంతో ప్రజలకు సేవ చేయాలని చెప్పే నాయకుడు ఇక లేరని వారి ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,కొండల్ రెడ్డి,కోకొండ జగన్,బాణాల నారాయణరెడ్డి,చేర్యాల శ్రీనివాస్, బంటి గౌడ్,తదితరులు నివాళులర్పించారు.

## ఒక మోస్తరు వర్షం వస్తే కష్టమే..డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం




**మెహిదీపట్నం,మే08 (సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం యంధలి డివిజన్లల్లో సిల్ట్ తొలగింపు,మురుగు నీటి కాలువల మ్యాన్ హోళ్లు మరమ్మతులు,అధ్వాన్న స్థితిలో అనేక మ్యాన్ హోళ్లు నూతనంగా నిర్మించాలని కోరుతూ గుడ్ గవర్నెన్స్ ఫోరమ్ కార్వాన్ సభ్యులు జొన్నకుంటి మధుసూధన్,లక్ష్మీకాంత్ యాదవ్ ఖైరతాబాద్ జోన్ జోనల్ కమిషనర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కార్వాన్ నియోజకవర్గంలో అనేక ప్రాంతాలలో మురుగు నీటి పారుదల మ్యాన్ హోళ్లు దీర్ఘకాలంగా నిర్లక్ష్యం చేయడం వల్ల అధ్వాన్న స్థితి చేరుకుని చిన్నపాటి వర్షానికే రోడ్లపై పారుతుందని,ముఖ్యంగా వర్షాకాలంలో తరచుగా దుర్వాసనతో తీవ్రమైన ప్రజారోగ్య సమస్యలకు దారితీస్తోందన్నారు. కార్వాన్,లంగర్ హౌజ్,గోల్కొండ,నానల్ నగర్, టోలీచౌకీ డివిజన్ల చుట్టుపక్కల ప్రాంతాలలో డ్రైనేజీ వ్యవస్థ ఒక మోస్తరు వర్షపాతానికి కూడా సరిపోవడం లేదన్నారు. యుద్ధ ప్రతిపాదికన చర్యలను ప్రారంభించవలసిందిగా జోనల్ కమిషనర్ ను అభ్యర్థిస్తున్నామని అన్నారు.

# కీర్తన గోల్డ్ ను ప్రారంభించిన హైకోర్టు మాజీ ఏజీపీ గౌరిగే మల్లేష్ కురుమ





**హైదరాబాద్,మే 08 (సూర్యరేఖ)** పీర్జాదిగూడ కార్పొరేషన్ లో ఉప్పల్ డిపో ప్రక్కన గౌరిగే కాంప్లెక్స్ లో కీర్తన గోల్డ్ ను రాష్ట్ర బీఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు,హైకోర్టు మాజీ ఏజిపి గౌరిగే మల్లేష్ కురుమ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా గౌరిగే మల్లేష్ కురుమ మాట్లాడుతూ... కీర్తన గోల్డ్ మన తెలుగు వారిదని 87 పైసల వడ్డీతో బంగారంపై ఋణం యిస్తున్నారని తులానికి రూ.75000/-వేలు చెల్లిస్తారని తెలిపారు.ఈ అవకాశం అందరూ ఉపయోగించు కోవాలని కోరారు.కొత్త లక్ష్మణ్ గౌడ్ లాకర్ రూమ్ ప్రారంభించారు. సిహెచ్. లక్ష్మణ్ రావు,ఒగ్గు ధర్మయ్య, లు క్యాషియర్ క్యాబిన్,సేఫ్టీ లాకర్ ప్రారంభించారు. కీర్తన గోల్డ్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ. కీర్తన గోల్డ్ ఆంధ్ర, తెలంగాణ కర్ణాటక తమిళనాడు రాష్ట్రం లలో పనిచేస్తున్నాయని,ఈ బ్రాంచ్ తెలంగాణలో 56 వ బ్రాంచ్ అని పేర్కొన్నారు.త్వరలో 50 బ్రాంచీలు తెలంగాణలోనే ప్రారంభం అవుతాయని తెలిపారు.15 నిమిషాలలో గోల్డ్ లోన్స్ ఇస్తామని ఆధార్,పాన్,కార్డు లు భంగారం ఉంటే చాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శారద,కోటేశ్వర్ రావు నీలం శ్రీనివాస్,రాజేష్ కుమార్,ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ముడవ చివరిరోజు శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి 332వ అఖండ దీపారాధన మహోత్సవాలు








**మెహిదీపట్నం,మే 08 (సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని సాహుకారి కార్వాన్ హనుమాన్ స్ట్రీట్ లోని శ్రీ పంచముఖ బ్రహ్మ దేవాలయము యందు విశ్వకర్మ సేవా సంఘం అధ్యక్షులు సి.నరహరి చారి అద్వర్యంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి వారి 332వ అఖండ దీపారాధన పల్లకి సేవ మహోత్సవాలు ముడవ రోజు గురువారం ఘనంగా జరిగాయి.వైశాఖ శుఏకాదశి ఉ:10.30నిలకు నిత్యపూజలు,చక్రతీర్తము,శ్రీ స్వామి వారి పల్లకి సేవ కార్యక్రమాలలో పలువూరు భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని తీర్థ ప్రసాదలను స్వీకరించి స్వామివారి దివ్యానుగ్రహపాత్రులై ధన్యజీవులై తరించారని నరహరి చారి పేర్కొన్నారు.భక్తుల కోలాహలంతో స్వామి వారి పల్లకి సేవ కార్యక్రమం ఘనంగా కోనసాగాయి.ఈ కార్యక్రమంలో హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నామని రాజు వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్యాల భాస్కర్ సలహాదారులు ఆర్.ప్రేమ చారి కోశాధి కారి ఆర్,రమేష్ చారి,అనంత చారి,వినయ్ కుమార్ తదితర భక్తులు పాల్గొన్నారు.

### ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మృతి..

**ఉప్పల్,మే 08 (సూర్యరేఖ)** ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి(78) గురువారం ఉదయం హబ్సిగూడలోని నివాసంలో మృతిచెందారు.కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆరోగ్యం మరింత క్షీణించి తుదిశ్వాస విడిచారు.1945లో ఉప్పల్ పరిధి మల్లాపూర్ లో ఆయన జన్మించారు.మల్లాపూర్ జెడ్పిహెచ్ఎస్ లో 9వ తరగతి వరకు చదివారు. కాంగ్రెస్ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి జీవితాంతం అందులోనే ఉన్నారు.కాప్రా మున్సిపాలిటీ ఛైర్మన్, 2009 - 2014 వరకు రాజిరెడ్డి ఎమ్మెల్యేగా కొనసాగారు.2009లో ఉప్పల్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఆయన బీఆర్ఎస్ అభ్యర్థి ముత్తిరెడ్డి యాదిగిరిరెడ్డిపై 28,183ఓట్ల మెజారిటీతో గెలిచారు.2012 లో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా కొనసాగారు. 2014లో పోటీ చేయకుండా తన సోదరుడు బండారి లక్ష్మారెడ్డిని పోటీలో నిలిపారు.రాజిరెడ్డి మృతి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలిపారు.రాజిరెడ్డి మృతిపట్ల వివిధ పార్టీల రాజకీయ నాయకులు,పలువురు ప్రజాప్రతినిధులు నివాళులు అర్పించారు.శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుండి హబ్సిగూడలోని మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి నివాసం నుండి అంతిమ యాత్ర ప్రారంభం అవుతుందని,నాలుగు గంటలకు అంత్యక్రియలు చీర్యాలలోని బండారి వ్యవసాయ క్షేత్రంలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలియజేశారు.



### శాంతి బద్రతలు కాపాడటంలో సంపూర్ణ సహకారం అందిస్తాం..



**మెహిదీపట్నం,మే08 (సూర్యరేఖ)** లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా వచ్చిన బి.వెంకట్ రాములు ను కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం బిబ్లాక్ అద్యక్షులు కె.చంటి బాబు,కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఉస్మాన్ హాల్ హాజీరి,లతో కాంగ్రెస్ నాయకుల బృందం మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం ఘనంగా శాలువాల తో సత్కరించి,సన్మానం చేసి శుభకాంక్షలు తేలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విధి నిర్వాహణలో శాంతి బద్రతలు కాపాడటంలో సంపూర్ణ సహకారం అందిస్తాం అని అన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకుల చంద్ర శేఖర్ శ్రీనివాస్ శోబాపాండే శ్రీరాములు,సంతోష్ గౌడ్,శ్రీకాంత్,అలీ,ఐలేష్,జగన్ గౌడ్ తధితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అధికారులతో ఆర్డీఓ సమావేశం..



**రామాయంపేట,మే 08 (సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో గురువారం తహసిల్దార్ కార్యాలయంలో ఆర్డీవో రమాదేవి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. రామాయంపేట మండలంలో పిఎసిఎస్,ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ఇన్చార్జి అధికారులు ధాన్యాన్ని రైస్ మిల్లుల కు త్వరగా రవాణా చేసే విధంగా ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని అధికారులకు తెలిపారు.అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసి లారీల ద్వారా రైస్ మిల్లులకు తరలిస్తుండగా టార్పాలిన్ ఖచ్చితంగా లారీలపై కప్పాలని సూచనలు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు.రైస్ మిల్లు యజమానులతో సమావేశం నిర్వహించి 6 గంటల్లో లారీని దించాలని తెలిపారు.అలాగే ఎండల తీవ్రత కారణంగా హమాలీ కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయాలని పేర్కొన్నారు. పిఎసిఎస్ కేంద్రాలలో ధాన్యం రికార్డులు సరిగ్గా ఉండేటట్లు చూసుకోవాలని అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రజకుమారి,మండల అధికారులు, మండల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### చలివేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..




**రామాయంపేట,మే08(సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో గురువారం వేసవి కాలంలో ఎండల తీవ్రత కారణంగా పట్టణ నాలుగో వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు ఆధ్వర్యంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి సుప్రభాత రావు మెదక్ చౌరస్తాలో చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...రామాయంపేట మండల కేంద్రానికి హైద్రాబాద్ కామారెడ్డి,మెదక్,సిద్దిపేట ప్రాంతాల నుండి వివిధ పనుల మీద వ్యాపార సముదాయాలకు ప్రయాణికులకు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు రాకపోకలు సాగిస్తారు.దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తి తీర్చడం కోసం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు.ప్రజల దాహార్తి కోసం ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని ప్రజలు 24 గంటలు సద్వినియోగం చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సుప్రభాత రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి,పార్టీ నాయకులు సరాపు యాదగిరి, గజవాడ నాగరాజు,దేమే యాదగిరి,సుందర్ సింగ్, సుంకోజు దామోదర్ చారి,వినయ్ సాగర్,అల్లాడి వెంకటేష్,చిలుక గంగాధర్,బొర్ర అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం






**రామాయంపేట,మే08(సూర్యరేఖ)** రామాయంపేట మండలం ఆర్ వెంకటాపూర్ గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు హెన్రీ రోనాల్డ్ జన్మదినం పురస్కరించుకొని మల్లారెడ్డి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వెంకటాపూర్ గ్రామంలో ఉన్న నిరుపేద ప్రజలందరికీ ఆరోగ్యం అందించే దిశగా రెడ్ క్రాస్ సొసైటీ తరఫున తాము అన్ని పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశామని తెలిపారు.ఒకప్పుడు జిల్లాల్లో అక్కడక్కడ శిబిరాలు నిర్వహించి ప్రజలకు సేవలు అందించే వారమని ఇప్పుడైతే ప్రతి గ్రామంలో కూడా రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్లడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి ఆసుపత్రి డాక్టర్లు,వైద్య బృందం,రెడ్ క్రాస్ మెదక్




శాఖ చైర్మన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి,కోశాధికారి డి.జి శ్రీనివాస్,శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు,దేమే యాదగిరి,వి.దామోదర్ రావు,మద్దెల సత్యనారాయణ మద్దెల రమేష్ సభ్యులు వి.సతీష్ రావు,తోట శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీటీని పేదలకు దూరం చేయడానికి కేంద్రం కుట్రలు చేస్తోంది

నాల్గో రోజు రిలే దీక్షలో కన్వీనర్ సాకే హరి

**అనంతపురము మే 08: బహుజన వేదిక న్యూస్** ఆర్టీటీని పేదలకు దూరం చేయాలనే కేంద్ర ప్రభుత్వం కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి పిలుపునిచ్చారు. ఆర్టీటీ ఎఫ్ సీఆర్ఏ రెన్యువల్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో నాలుగో రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి.ముఖ్య అతిథులుగా మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సుగామంచి సురేష్ బాబు. న్యాయవాది గౌని నాగన్న,మాల సంక్షేమ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కోట్ల గంగాధర్ విచ్చేసి మాట్లాడుతూ. ఆర్టీటీ ఉమ్మడి జిల్లాకు రావడం అదృష్టంగా భావించామని అయితే కేంద్ర ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులు చూస్తుంటే బాధ కలిగిస్తోందన్నారు.పేద ప్రజలను ఆదుకొని అభివృద్ధి పరచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆర్టీటీపై ఎందుకంత కక్ష అన్నారు. విదేశాల నుండి వస్తున్న నిధులను ఆపకుండా ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ జరిపి సేవలు పునరుద్ధరించేలా కేంద్రం చొరవ చూపాలన్నారు.ఆర్టీటీ చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి అందరి భాగస్వామ్యంతో ఆర్టీటీని కాపాడుకోవాలన్నారు.అలాగే అఖిలపక్ష కమిటీ




నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో ఆర్టీటీపై కేంద్రం ప్రభుత్వం సరుతులను వెనక్కి తీసుకునే విధంగా మాట్లాడాలని కోరారు.ఆర్టీటీకి ఏర్పడిన అడ్డంకులను తొలగించుకోవడానికి ఎంతటి పోరాటాలకైనా సిద్ధపడతామన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షులు ఓబులేసు.డిస్కవరీ అనిల్ కుమార్.ఫైట్ ఫర్ రైట్స్ అధ్యక్షులు కేపీ రాజు.దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు షఫీ.జై భీమ్ సేన బికేస్ ఆనంద్. సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు సుగామంచి శ్రీనివాసులు. ఎమ్మార్పీఎస్ చిన్న ఆంజనేయులు. ఆశ్రయ అనాథాశ్రమం కృష్ణారెడ్డి. లెప్రసి సంఘం రామచంద్ర రెడ్డి.క్రిస్టియన్ మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్. ఉరుముల సంఘం ఉరుముల రాము. కళాకారులు తరిమెల రాజు, వెంకటేష్. జేఏసీ నాయకులు భీమ్సేన రావు.సాకే గోవర్ధన్.రామకృష్ణ.నారాయణస్వామి.రాకెట్ల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ సుజాత సూరేపల్లిని వెంటనే సస్పెండ్ చేసి,అరెస్ట్ చేయాలి

### పడాల అనంత కృష్ణ



**మెహిదీపట్నం,మే 08(సూర్యరేఖ)** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉగ్రవాదంపై తీసుకుంటున్న కఠిన చర్యలకు ఆపరేషన్ సిందూర్ కు ప్రపంచ దేశాలు ఆయనకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయని భారతీయ జనతా పార్టీ అనుబంధ బిజెవైఎం మాజీ ప్రధాన కార్యదర్శి పడాల అనంత కృష్ణ అన్నారు.కాని ఆపరేషన్ సింధూర్' పై విషం కక్కిన శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సుజాత సూరేపల్లి ఇటీవల సుజాతను విద్యా కమిషన్ సలహాదారుగా నియమించిన రేవంత్ సర్కారు విద్యా వ్యవస్థలో ఉంటూ ద్వేషాన్ని నూరిపోస్తున్న వైనం సూరేపల్లి లాంటి అర్బన్ నక్సల్స్ వల్ల విద్యార్థుల జీవితాలు చిన్నాభిన్నం చేస్తున్న సుజాతను వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు.ఈ సందర్భం గా అనంత కృష్ణ మాట్లాడుతూ..శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సుజాత సూరేపల్లి విద్యా వ్యవస్థలో ఉంటూ,విద్యార్థులకు ద్వేషాన్ని నూరిపోస్తున్న వైనం సూరేపల్లి లాంటి అర్బన్ నక్సల్స్ వల్ల విద్యార్థుల జీవితాలు చిన్నాభిన్నం అవుతాయని తెలిపారు.సుజాతను వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలని,విద్యా కమిషన్ సలహాదారు పదవి నుండీ తొలగించాలని సూచించారు.సూరేపల్లి సుజాత గత చరిత్రపై కూడా విచారణ జరిపించి చార్యలు తీసుకోవాలంటూ పడాల అనంత కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇంద్ర ఆర్కేడ్ అపార్ట్మెంట్ ఆవరణలో పాదాచారుల దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రం ప్రారంభం..






**ఉప్పల్,మే 08(సూర్యరేఖ)**సామాజిక సేవలో భాగంగా ఇంద్ర ఆర్కేడ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో దాతల సహాయంతో స్ట్రీట్ నెంబర్ 8,హబ్సిగూడలో ఉచిత చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.శుద్ధమైన మంచినీటితో చలివేంద్రం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ పై ఉన్న" నీటిని అమ్మడం కొనడం నేరంగా పరిగనించే రోజులు రావాలని ఆశిస్తూ..అని ఉన్న నినాదం చూపారులను,పాదాచారులను ఆకర్షిస్తూ ఆలోచింపచేసేదిగా ఉంది.ఈ కార్యక్రమానికి ఇంద్ర ఆర్కేడ్ అపార్ట్మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఈ. నరసింహచారీ,సెక్రటరీ శ్రీమతి సరళ,ట్రెజరర్ జగదీశ్వర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ ప్రభాకర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కైలాషపతి బీజేపీ ఉప్పల్ అసెంబ్లీ ఐటీ సెల్ కన్వీనర్ శాంతి కుమార్ దాతలు జయరాం,సీమ శ్రీవాస్తవ,ఎన్.వి.ఎస్ మూర్తి హరిహర వర్మ శ్రీ లక్ష్మి ప్రీతీ అపర్ణ,రియాంష్,రిషాన్, క్రిషిక కమలాశ్రీ,ఆరుష్ సాయి దుర్గ మహేశ్వరీలు పాల్గొన్నారు.

## వంగర మండలంలో మంచి నీటి కొరత లేకుండా చూడాలి.పంచాయతీ సెక్రటరీలకు ఎంపిడిఓ రఘునాథ చారి ఆదేశాలు..



**వంగర(విజయనగరం)మే 08 : బహుజన వేదిక న్యూస్** వేసవి దృష్ట్యా వంగర మండలంలోని ప్రతి గ్రామంలోనూ మంచినీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వంగర మండల నూతన ఎంపిడిఓ గాబాధ్యతలు చేపట్టిన ఎస్. రఘునాధాచారి పంచాయతీ సెక్రటరీలకు ఆదేశాలు జారీ చేశారు.గురువారం ఎంపిడిఓ గా బాధ్యతలు చేపట్టిన ఆయన మండల స్థాయిలో పంచాయతీ కార్యదర్శి లతో మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ సదర్భంగా జరిగి నసమావేశంలో ఆయన ముఖ్యంగా మండు వేసవిలో ఏ గ్రామంలో కూడా మంచి నీటి సమస్య లేకుండా చూడాలనీ ఆయనసూచించారు. మంచినీటి కొరత లేకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆయనకోరారు. గ్రామాలు పరిశుభ్రంగా వుండేలా చూసుకో వలసిన బాధ్యత మీ పై ఉందన్నారు.మురుగు కాల్వలు పరిశుభ్రంగా ఉండాలని, అలా ఉన్ననాడు గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.అలా ఉన్ననాడు ప్రజలకు ఇబ్బందులు ఉండవన్నారు. మన మిత్రకంపెయిన్ లో బాగంగా 0 నుండి 5 సంవత్సరాల వయసున్న పిల్లలందరికి ఆధార్ జనరేట్ చేయాలన్నారు.ఈ నెల 21 నుండి 23 వరకు జరుగబోవు స్వర్ణ ఆంధ్ర సంకల్పం కోసం అన్ని సచివాలయలు గ్రామ స్థాయిలో నివేదిక లతో సిద్ధం గా వుండాలని ఆదేశాలు ఈమేరకు జారీ చేశారు. సిటిజెన్స్, ఈ కె వైసీ, టాక్స్ లు, హౌస్ హోల్డ్స్ ఆధార్ అసెస్ మెంట్స్ స్వర్ణ పంచాయతీ పోర్టల్ లో అప్లోడ్, పీ జీ ఆర్ ఎస్ రెడ్రిషల్ తదితర అంశాలపై తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఈ ఓ పీ ఆర్ డి యస్ గణేష్, మండలంలో ని 19 గ్రామ సచివాలయాల పంచాయతీ సెక్రటరీలు తదితరులుపాల్గొన్నారు

## క్యాన్సర్ రాకుండా ఉండాలంటే ఈ పండు మస్తు పని చేస్తుంది!



డ్రాగన్ ఫ్రూట్ లో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. అలాగే ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు బాగా ఉంటాయి. ఇవి శరీరంలో రోగాలు రాకుండా కాపాడుతాయి. వైరస్, బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్లు దరిచేరకుండా ఉంటాయి. ఈ పండు తినడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్ లో కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటుంది. సాచురేటెడ్ కొవ్వులు కూడా చాలా తక్కువగా ఉంటాయి. ఒమేగా 3, ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉండటం వల్ల గుండె బలంగా ఉంటుంది. హృదయ సంబంధ సమస్యలు రాకుండా ఉంటాయి. డ్రాగన్ ఫ్రూట్లో బీటాసయానిన్స్, ఫ్లేవనాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. వీటితో పాటు విటమిన్ సి కూడా శరీరానికి అందుతుంది. ఇవి శరీరంలో ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గిస్తాయి. దీంతో క్యాన్సర్ కణాలు పెరగకుండా ఉండే అవకాశం ఉంటుంది. ఈ పండులో కాల్షియం, మెగ్నీషియం లాంటి పోషకాలతో పాటు ఫాస్పరస్ కూడా ఉంటుంది.

# విద్యార్థుల కళాశాలకి రాకపోతే డబ్బులు వసూలు చేస్తున్న ప్రభుత్వ ఐటిఐ కళాశాల యాజమాన్యం

**ఒక్కరోజు అప్సెంట్ అయితే 200 వారం రోజులు అప్సెంట్ అయితే 1000 రూపాయల వసూలు**

**ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో పనుల కోసం విద్యార్థులతో డబ్బులు వసూలా??**

**విద్యార్థులతో డబ్బులు వసూలు చేస్తున్న ఐటిఐ ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల వద్ద ధర్నా**

**ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మంజునాథ్ ఉమా మహేష్**





**అనంతపురము అర్బన్ మే 08 : బహుజన వేదిక న్యూస్** అనంతపురం నగరంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల విద్యార్థులతో కళాశాలకు రాకపోతే విద్యార్థులు ఉండే డబ్బులు వసూలు చేస్తున్న దాన్ని నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఐటిఐ కళాశాల వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మంజునాథ్ ఉమా మహేష్ మాట్లాడుతూ అనంతపురం నగరంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యార్థులతో ఒక్క రోజు అప్సెంట్ అయితే 200 చొప్పున వారం రోజులు అప్సెంట్ అయితే ?1000 చొప్పున వసూలు చేస్తున్న ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు, విద్యార్థులకు మాయమాటలు చెప్పి మీకు హాజరు శాతం100% కి 100% వచ్చేలా చేస్తాం ఒక్కరోజు అప్సెంట్ అయితే 200 కట్టండి వారం రోజులు అప్సెంట్ ఐతే వేయి రూపాయలు ఇవ్వండి అనే విధంగా ప్రభుత్వ ఐటిఐ కళాశాల యాజమాన్యం వ్యవహరిస్తుంది.. ఐటిఐ కళాశాలలో ఫ్యాన్లు లేకపోయినా లైట్లు పనిచేయకపోయినా వాటికి విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేయడం దారుణమని మండిపడ్డారు. విద్యార్థులకు విద్య చెప్పాల్సినటువంటి ఉపాధ్యాయులే విద్యార్థుల నుండి డబ్బులు వసూల్ చేస్తూ విద్యార్థులకు తరగతులు చెప్పకుండా మాకు ఇష్టం వచ్చినప్పుడే తరగతులు చెప్తాం మీకు ఇష్టముంటే రండి లేకుంటే లేదు అనే విధంగా వ్యవహరిస్తున్నారు. విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థులతో మత్తు పానీయాలు తెప్పించుకొని కళాశాలలోనే త్రాగుతూ విద్యార్థులకు తరగతులు చెప్పకుండా విద్యార్థులకు మాయ మాటలు చెపూతూ ఒక వారానికి కాను ఒకటి లేదా రెండు తరగతులు మాత్రమే చెబుతూ తరగతులు విద్యార్థులను మోసం చేస్తున్నారు కాబట్టి తక్షణమే ప్రిన్సిపాల్ గారు ఎవరైతే డబ్బులు వసూలు చేశారో ఆ ఉపాధ్యాయుల పైన చర్యలు తీసుకోనీ ఉపాధ్యాయులును సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తాం హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి నాని నగర సహాయ కార్యదర్శి సమీర్ సాయి ప్రవీణ్ బాబు జాన్ ప్రశాంత్ సుపియన్ కళాశాల విద్యార్థులు జగన్ కిరణ్ ప్రేమ్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

# నిజాంపేటలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మించండి





**బస్టాండ్ లేక ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు..**

**బస్టాండ్ నిర్మాణం కోసం స్థలాన్ని హద్దు బంద్ చేసుకున్న ఆర్టీసీ అధికారులు**

**బస్టాండు లేక బస్సుల కొరకు రోడ్లపై పడిగాపులు కాస్తున్న ప్రయాణికులు..**

**నిజాంపేట,మే08(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ కొరకై పాత బస్టాండ్ సమీపంలో స్థలం కేటాయించి ఉన్న ఆర్టీసీ అధికారులు హద్దు బంద్ చేసుకున్నారు. మండలంలో బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఎండాకాలం బస్సుల కోసం ప్రయాణికులు ఎండల్లో నిలబడే పరిస్థితి నెలకొంది. మండలం ఏర్పడి పది సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ బస్టాండ్ లేకపోవడం శోచనీయంగా మారింది. ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాలు లేక పక్కా భవనాలు నిర్మించట్లేదేమో కానీ.ఆర్టీసీ బస్టాండ్ కోసం నూతన బస్టాండ్ లో స్థలము ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ పరిధిలో హద్దు బందు చేసుకోవడం జరిగింది.అలాగే పాత బస్టాండ్ లో ఆర్టీసీ అధికారులకు స్థలం రిజిస్ట్రేషన్ చేయించినప్పటికీ ఆర్టీసీ అధికారులు ప్రహరి గోడ నిర్మించుకుని హద్దు బంద్ చేసుకోవడమే జరిగింది కానీ బస్టాండ్ నిర్మాణ పనులు చేయడంలో జప్యం ఎందుకు ఏర్పడుతుందని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నూతన నిజాంపేట మండలానికి ప్రభుత్వ కార్యాలయాలకు పక్క భవనాలు లేకపోవడం మండల ప్రజలు చేసుకున్న దురదృష్టమా. పాలకుల వైఫల్యమా.. అధికారులు చేస్తున్న నిర్లక్ష్యమా అంటూ మండలంలో పలువురు చర్చించుకుంటు న్నారు. ఇకనైనా ఆర్టీసీ అధికారులు స్పందించి నిజాంపేటలో హద్దు బంద్ చేసుకున్నటువంటి స్థలంలోబస్టాండ్ పనులు ప్రారంభించాలని గ్రామస్తులు కోరుతున్నారు.


**- నిజాంపేటలో బస్టాండ్ నిర్మాణ పనులు చేపట్టండి..**

**జీడీ చంద్రకాంత్ గౌడ్**



నిజాంపేటలో బస్టాండ్ లేక రామాయంపేట సిద్దిపేట, మెదక్,వెళ్లే ప్రయాణికులు బస్సుల కోసం రోడ్లపై నిలబడే పరిస్థితి నెలకొంది. గ్రామం లో కొత్త బస్టాండ్ లో బస్టాండ్ నిర్మాణం కోసం కొరకు పిల్లర్లు వేసి వదిలిపెట్టారు.అలాగే పాత బస్టాండ్ లో ఆర్టీసీ అధికారులు ప్రహరీ గోడ నిర్మించుకొని పట్టి స్థలాన్ని హద్దు బందు చేసుకోవడమే జరిగింది. కానీ పనులు మాత్రం ప్రారంభించలేదు. మండల కేంద్రంలో బస్టాండ్ కొరకు స్థలము ఉన్న బస్టాండ్ నిర్మాణం చేసేందుకు అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారో ప్రజలకు అంతు చిక్కని సమస్యగా మారింది. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టాలి..

## ఔటర్ రింగ్‌రోడ్డుపై ప్రమాదం..గాల్లోకి ఎగిరి పడి మృతి చెందిన డ్రైవర్..మరొకరికి తీవ్ర గాయాలు



**రాజేంద్రనగర్,మే08(సూర్యరేఖ)** ఆగి ఉన్న కారుకు రికవరీ డ్రైవర్ టైర్ మారుస్తుండగా మరో కారు వచ్చి ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషాదకర సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్ పై చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే గురువారం తెల్లవారుజామున గచ్చిబౌలి వైపు నుంచి ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా శంషాబాద్ వైపు వెళ్తున్న ఓ కారు రాజేంద్రనగర్ హిమాయత్ నగర్ ఔటర్ రింగ్ రోడ్డు పైకి రాగానే ఒక్కసారిగా బ్రేక్ డౌన్ అయ్యింది.దీంతో కారులో ఉన్నవారు వెంటనే రికవరీ వ్యాన్ కు ఫోన్ చేసి పిలిపించారు.రికవరీ వ్యాన్ వచ్చి ఔటర్ రింగ్ రోడ్డు మీద ఆగి ఉన్న కారు టైర్ మారుస్తుండగా టయోటా కారు బీభత్సం సృష్టించింది.అతి వేగంగా దూసుకు వచ్చి టైర్ మారుస్తున్న రికవరీ వ్యాన్ డ్రైవర్ ను,మరొకరిని ఢీకొట్టింది.దీంతో టైర్ మారుస్తున్న డ్రైవర్ శివకేశవ (40)గాల్లోకి ఎగిరి కింద పడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా,మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడ్డ వ్యక్తిని ఆసుపత్రికి తరలించి,మృతి చెందిన డ్రైవర్ శివకేశవ (40) మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గురు పీఠానికి విరాళాలు అందుజేత..





**శివంపేట,మే08(సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రానికి చెందిన జంగం వెంకటేష్ ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ కు రూ.11 వేలు విరాళం అందజేశారు.వారికి,వారి కుటుంబ సభ్యులకు ఆ దత్తాత్రేయ మహాస్వామి షీరిడి సాయి నాధుని ఆశీస్సులు సదా ఉండాలని వెంకటేష్ కుటుంబం, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని దత్తాత్రేయ స్వామిని ప్రార్థించామని తెలిపారు.గూడూరు గ్రామానికి చెందిన పబ్బ సందీప్ గురుపీఠంలో షిరిడి సాయిబాబా దేవస్థానంలో ప్రతిష్టించే కుర్మావతారానికి రూ.2 వేలు శ్రీగురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ కు పంపించడమైనది.వారి కుటుంబ సభ్యులను ఆ దత్తాత్రేయ స్వామి షిరిడి సాయినాథులు సదా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని,ఆ దత్తాత్రేయని షిరిడి సాయి నాధుని కరుణ సదా వారి కుటుంబంపై వర్శించాలని కోరుచున్నామని గురుపీఠం వ్యవస్థాపకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దవాని శివకుమార్ గౌడ్ తెలిపారు.

## అడ్డంగా బుక్ చేస్తున్న షీ టీమ్స్...

**హైదరాబాద్ :** దేశంలో ఎన్ని కఠిన చట్టాలు అమలు చేస్తున్నా లైంగిక వేధింపులు ఆగట్లేదు. 90శాతం మహిళలపైనే కామాంధులు లైంగిక దాడికి పాల్పడుతున్నారు. పసి పిల్లల నుంచి ముసలమ్మలదాకా వయసుతో సంబంధం లేకుండా అత్యాచారాలకు పాల్ప డుతున్నారు. ముఖ్యంగా నగరాల్లో డేటింగ్, లివింగ్ రిలేషన్ పేరిట దారుణాలు జరుగుతు న్నాయి. తాజాగా బయటపడిన కొన్ని ఘటనలపై షీ టీమ్స్ ప్రత్యేక దృష్టిపెట్టాయి. 100 మందికిపైగా నిందితులను పక్కా ఆధారాలతో పట్టుకుని శిక్షలు విధిస్తున్నాయి.

**నగ్న వీడియోలు తీసి బ్లాక్ మెయిల్..**

హైదరాబాద్‌లో ఓ వ్యక్తికి ఫేస్ బుక్ లో పరిచమైన మహిళతో అక్రమ సంబంధం కుదిరింది. దీంతో ఆమెను ఓయో రూమ్ కు తీసుకెళ్లి, నమ్మించి నగ్నంగా ఉన్నప్పుడు వీడియోలు చిత్రీకరించాడు. ఆ తర్వాత ఆమె నుంచి డబ్బులు డిమాండ్ చేయడంతోపాటు తనకు కావాల్సినప్పుడు రావాలని బెదిరించాడు. మరింతమంది స్త్రీలను శృంగారంలో కోసం పపించాలని వేధించాడు. దీంతో వెంటనే ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా.. షీ?టీమ్స్ బృందాలు అరెస్ట్ చేసినట్లు డీసీపీ డాక్టర్ ఎన్‌జేపీ లావణ్య తెలిపారు. నిదింతుడికి 3 రోజుల జైలు శిక్ష వేశారు.

**పోలీసులకే షాక్ ఇచ్చిన యువతి..**

ఇలాంటిదే మరో ఘటన వెలుగులోకి వచ్చింది. బేగంపేటకు చెందిన ఓ యువతి తన ఫ్రెండ్స్ తో కలిసి పార్టీ చేసుకుంది. అయితే ఇదంతా రహస్యంగా వీడియో తీసిన పక్క ఇంట్లో ఉండే యువకుడు.. ఆమెను బ్లాక్ మెయిల్ చేశాడు.

# ఛాయాపురంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో కాన్వాయ్ రిహార్సల్









**-: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ.పి.ఎస్ పర్యవేక్షణలో కొనసాగిన రిహార్సల్**

**వజ్రకరూరు, మే 08 : బహుజన వేదిక న్యూస్** వజ్రకరూరు మండలం ఛాయాపురం పర్యటనకు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు బందోబస్తు నేపథ్యంలో గురువారం కాన్వాయ్ రీహార్సల్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ.పి.ఎస్ పర్యవేక్షణలో కేటాయించిన ప్రదేశాలలో పోలీసు సిబ్బంది, అధికారులు ఉంటూ పటిష్ట బందోబస్తు నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాలు, ఆయా మార్గాల గుండా కాన్వాయ్ కొనసాగింది. హెలిప్యాడ్ వద్ద వి.వి.ఐ.పి దిగింది మొదలు తిరిగి బయలుదేరేంత వరకు పోలీసు అధికారులు, సిబ్బంది ఎలా బందోబస్తు, విధులు నిర్వర్తించాలో, భద్రత ఎలా చేపట్టాలో, కాన్వాయ్ ఎలా సాగాలో రిహార్సల్ చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో పాటు జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అదనపు ఎస్పీలు డి.వి.రమణమూర్తి, ఇలియాజ్ బాషా, పలువురు డీఎస్పీలు, సి.ఐలు, ఆర్ఐలు, ఎస్సైలు ఆర్ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఈనెల 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా వజ్రకరూరు మండలం ఛాయాపురంలో హెలిప్యాడ్, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులు, ప్రజావేదిక సభకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేసేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు. తక్షణమే ఏర్పాట్లని పూర్తి చేసి సీఎం పర్యటనకు సర్వం సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు కేశవనాయుడు, ఆర్బిఎస్కె శ్రీనివాస్, వసంతబాబు, హెచ్ఎన్ఎస్ ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, సీఎంఓ అధికారులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సమస్యల పరిష్కారానికి గుడ్ మార్నింగ్ మణికొండ దోహదం





సీతారాం దూళిపాల

**మణికొండ,మే08(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో జలమండలి విభాగం అధికారులు ప్రజలకు మంచినీటిని సరఫరా చేయడంలో విఫలం అవుతున్నారని మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాల అన్నారు. గురువారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ బయూత్ కాలనీలో గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీతారాం దూళిపాల మాట్లాడుతూ...జలమండలి లైన్మెన్లు ఇష్టారాజ్యంగా మంచినీటి సరఫరా చేస్తున్నారని అడిగితే నీటి సరఫరా లేదంటూ చేతులు ఎత్తేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రజల వద్ద నుంచి డబ్బులను వసూలు చేసి నీటి అమ్మకానికి ట్యాంకర్లు సరఫరా చేసి వ్యాపారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఖాళీ స్థలం ప్లాట్లతోపాటు వీధుల్లో చెత్త చెదారం పేరుకు పోయిందని తెలిపారు. దీంతో దోమల బెడద తీవ్రం కావడంతో పాటు దుర్వాసన తీవ్రంగా వస్తుందని అన్నారు. విద్యుత్ సరఫరా సరిగా లేదని దీంతో నిధి దీపాలు రాత్రు లు వెలగడం లేదని అన్నారు. ఈ సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని తెలిపారు.




ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జి.నరేందర్ అందే లక్ష్మణరావు ఏర్పుల శ్రీకాంత్, సంఘం శ్రీకాంత్ భానుచందర్ బొడ్డు శ్రీధర్ సుమనలిని రమణమూర్తి,బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## పసిడి ప్రియులకు షాక్



బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు పరుగులు పెడుతున్నా యి.. ఇటీవల గతంలో ఎన్నడూ లేని విధంగా ఆల్‌టైమ్ హైకి ఎగబాకి.. లక్ష మార్కు దాటిన విషయం తెలిసిందే.. ఆ తర్వాత పసిడి ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చినట్లే వచ్చి.. మళ్లీ ఎగబాకు తున్నాయి. బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల గతంలో ఎన్నడూ లేని విధంగా ఆల్‌టైమ్ హైకి ఎగబాకి.. లక్ష మార్కు దాటిన విషయం తెలిసిందే.. ఆ తర్వాత పసిడి ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చినట్లే వచ్చి.. మళ్లీ ఎగబాకుతున్నాయి.. వాస్తవానికి అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి. ఒక్కోసారి ధరలు తగ్గితే.. మరికొన్నిసార్లు పెరుగుతుంటాయి. ప్రస్తుతం బులియన్ మార్కెట్‌లో స్వచ్ఛమైన పసిడి ధర 99వేలకు పైగా ఉంది. మే 08 2025 గురువారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. ధరలు స్వల్పంగా పెరిగాయి.. దేశీయంగా 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.90,760 గా ఉండగా.. 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.99,010 గా ఉంది. వెండి కిలో ధర రూ.99,100లుగా ఉంది. పదిగ్రాముల బంగారంపై రూ.100, కిలో వెండిపై రూ.100 మేర ధర పెరిగింది. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.90,910, 24 క్యారెట్ల ధర రూ.99,160 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.98,010 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల రేటు రూ.99,010 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది.

## కోల్ ఇండియాకు రూ.9,593 కోట్ల లాభాలు




దేశంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తిదారు కోల్ ఇండియా 2024-25 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 12 శాతం వృద్ధితో రూ.9,593 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.8,530 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఆర్థిక సంవత్సరం 2024-25కు గాను తుది డివిడెండ్ కింద ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.5.15 చెల్లించడానికి కోల్ ఇండియా బోర్డు నిర్ణయించింది. ఎజిఎం తర్వాత ఈ మొత్తాన్ని 30 రోజుల్లో చెల్లించనుంది. గడిచిన క్యూ4లో కంపెనీ మొత్తం వ్యయాలు రూ29,057 కోట్లకు పెరిగాయి. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.28,950 కోట్లుగా నమోదయ్యాయి. 2024-25లో మొత్తంగా 781.05 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసింది. ఇంతక్రితం 2023-24లో 773.65 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరిగింది. బుధవారం ఎన్ఎస్ఇలో కోల్ ఇండియా షేర్ 1.6 శాతం పెరిగి రూ.384 వద్ద ముగిసింది.

## పీసీబీకి చావు దెబ్బ!
## రావల్పిండి స్టేడియంపై డ్రోన్ దాడి?..



పహల్గామ్ ఉగ్రదాడికి బదులిచ్చేందుకు భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోంది. మంగళవారం అర్ధరాత్రి తర్వాత భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మెరుపు దాడులు చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలు ధ్వంసమయ్యాయి. ఇందుకు బదులుగా పాకిస్తాన్ సరిహద్దుల వెంట కాల్పులకు తెగబడటంతో పాటు.. మిసైళ్లతో దాడికి దిగింది. ఇందుకు భారత సైన్యం ధీటుగా బదులిస్తోంది. యాంటీ మిసైల్ సిస్టమ్‌తో గాల్లోనే పాక్ క్షిపణులను పేల్చివేసింది. ఇందులో భాగంగా లాహోర్, రావల్పిండిలోని పాక్ సైనిక స్థావరాలపై దాడులు చేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో రావల్పిండి క్రికెట్ స్టేడియం సమీపంలో భారత్ డ్రోన్ అటాక్ జరిగినట్లు తెలుస్తోంది. మైదానానికి దగ్గర్లోనే దాడి జరిగినట్లు సమాచారం. కాగా ఇక్కడే గురువారం రాత్రి పాకిస్తాన్ సూపర్ లీగ్ (%ూూ%) మ్యాచ్ జరగాల్సి ఉంది. బాబర్ ఆజం కెప్టెన్సీలోని పెషావర్ జల్మీ- డేవిడ్ వార్నర్ సారథ్యంలోని కరాచీ కింగ్స్ మధ్య మ్యాచ్ నిర్వహించేందుకు పాక్ క్రికెట్ బోర్డు షెడ్యూల్ ఖరారు చేసింది. అయితే, స్టేడియానికి దగ్గర్లోనే డ్రోన్ దాడి జరగడంతో అప్రమత్తమైన పాక్ బోర్డు.. క్రికెటర్లు రావల్పిండి విడిచి వెళ్లిపోవాలని ఆదేశించినట్లు వార్తలు వస్తున్నాయి. పాకిస్తాన్‌కు చెందిన ఓ జర్నలిస్టు సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించినట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. డ్రోన్ దాడి నేపథ్యంలో అత్యవసరంగా సమావేశమైన పీసీబీ అధికారులు పీఎస్ఎల్ కొనసాగింపు , వేదికల మార్పు తదితర అంశాల గురించి చర్చినట్లు తెలుస్తోంది. కాగా న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, జింబాబ్వే తదితర దేశాలకు చెందిన పలువురు క్రికెటర్లు ప్రస్తుతం పాక్‌లోనే ఉన్నారు. మరోవైపు.. భారత్- పాక్ పరస్పర దాడుల నేపథ్యంలో తమ పౌరులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అమెరికా చెప్పడం పరిస్థితుల తీవ్రతకు అద్దం పడుతోంది. ఇలాంటి సమయంలో పాక్ టీ20 లీగ్ కొనసాగకపోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు.. రావల్పిండిలో ఈరోజు జరగాల్సిన మ్యాచ్‌ను కరాచీకి తరలించారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. కాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 నిర్వహణ హక్కులు దక్కించుకు న్న పాక్.. ఇటీవలే భారీగా డబ్బు ఖర్చు పెట్టి స్టేడియాలను పునరుద్ధరించింది.

# వసంత విహార్ కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన కంది శ్రవణ్ రెడ్డి





**ఉప్పల్,మే 08 (సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్లో హబ్సిగూడ వీధి నెంబర్ 8,లో వసంత విహార్ నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పొంగిపొర్లడంతో సమస్యపై వసంత విహార్ నగర్ కాలనీ,పెద్దలు గురువారం సాయంత్రం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సంబధిత అధికారులతో పాటు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డితో సమావేశమై చర్చించి డ్రైనేజీ క్లీనింగ్ లారీని పిలిపించి క్లీనింగ్ చేయించారు. భవిష్యత్తు లో కాలనీ డ్రైనేజ్ సమస్యలను త్వరలోనే పూర్తి స్థాయి పరిష్కారం చేపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర నాయక్ (ధర్మా),కాలనీ పెద్దలు వెంకటయ్య ఉపేందర్ ప్రభాకర్ డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజన్న సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ డిపో మేనేజర్ గా బి.కృష్ణారెడ్డి బాధ్యతల స్వీకరణ





**రాజేంద్రనగర్,మే08(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ రోడ్డు రవాణా సంస్థ డిపో మేనేజర్ గా డిపోలో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని నూతన డిపో మేనేజర్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఆయన రాజేంద్రనగర్ డిపో మేనేజర్ గా బాధ్యతలను చేపట్టారు. గతంలో ఆయన హైదరాబాద్ డిపో మేనేజర్ గా పనిచేసి బదిలీపై రాజేంద్రనగర్ కు వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్.టి.ఐ సుశీల మెకానికల్ ఇంజనీర్ నీలిమ,డిప్యూటీ సూపరింటెండెంట్ శేఖర్ రెడ్డి,డిపో సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాజేంద్రనగర్ డిపోను ఆర్థికంగా బలోపేతం చేసి డిపో అభివృద్ధికి చొరవ చూపడం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు డిపో సిబ్బంది కలసికట్టుగా పనిచేయాలని వివరించారు. సిబ్బంది ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకుంటూ వారికి మెరుగైన సౌకర్యాలను అందించేందుకు సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డిపో సిబ్బంది డిపో మేనేజర్ ను ఘనంగా సన్మానించారు.



# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయండి

ఆర్ఓడి జయచంద్రరెడ్డి

**చేగుంట,మే08(సూర్యరేఖ)** ధాన్యం కొనుగోలు నెమ్మదిగా జరుగుతున్న నేపథ్యంలో చేగుంటలోని తహసీల్దార్ కార్యాలయంలో తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రరెడ్డి ఏపీఎం,సీసీ, పీఏసిఎస్ ల,సీఈఓస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగంగా జరగాలని, ఎప్పటికీకప్పుడు కొనుగోలు వివరాలు ట్యాబులో నమోదు చేసి,రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరగా జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ నెల15 తేదీ కల్లా ప్రతి గ్రామంలో పీపీసీ లో సిద్ధంగా ఉన్న ధాన్యంను పూర్తిగా కొనుగోలు చేసి, పీపీసీ,లు త్వరగా క్లోజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆకాల వర్షాల వల్ల ధాన్యం తడిసినట్లయితే, రైతులు దిగులు చెంద వలసిన అవసరం లేదని అట్టి ధాన్యంను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. లారీల కొరత కొంత ఉంది కావున రైతులు తమ ట్రాక్టర్ ద్వారా ధాన్యం రవాణాను ముందుకు వస్తే అద్దె డబ్బులు చెల్లిస్థామని తెలిపారు. పీఏసిఎస్,సీఈఓల పనివిధానం పట్ల అసంత్రుప్తి వ్యక్త పరిచారు. పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు చిత్త శుద్ధితో పనిచేసినట్లయితే సత్ఫలితాలు వొస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీకాంత్, డిప్యూటీ తహసీల్దార్ స్వప్న, ఏపీఎం లక్ష్మీ నరసమ్మ మండల గిర్దవరులు పీపీసీ,ల ఇంచార్జీలు పీఏసిఎస్ ల,సీఈఓలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## అడ్డంగా బుక్ చేస్తున్న షీ టీమ్స్...



**హైదరాబాద్ :** దేశంలో ఎన్ని కఠిన చట్టాలు అమలు చేస్తున్నా లైంగిక వేధింపులు ఆగట్లేదు. 90శాతం మహిళలపైనే కామాంధులు లైంగిక దాడికి పాల్పడుతున్నారు. పసి పిల్లల నుంచి ముసలమ్మలదాకా వయసుతో సంబంధం లేకుండా అత్యాచారాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా నగరాల్లో డేటింగ్, లివింగ్ రిలేషన్ పేరిట దారుణాలు జరుగుతున్నాయి. తాజాగా బయటపడిన కొన్ని ఘటనలపై షీ టీమ్స్ ప్రత్యేక దృష్టిపెట్టాయి. 100 మందికిపైగా నిందితులను పక్కా ఆధారాలతో పట్టుకుని శిక్షలు విధిస్తున్నాయి.

**నగ్న వీడియోలు తీసి బ్లాక్ మెయిల్..**

హైదరాబాద్లో ఓ వ్యక్తికి ఫేస్ బుక్ లో పరిచమైన మహిళతో అక్రమ సంబంధం కుదిరింది. దీంతో ఆమెను ఓయో రూమ్ కు తీసుకెళ్లి, నమ్మించి నగ్నంగా ఉన్నప్పుడు వీడియోలు చిత్రీకరించాడు. ఆ తర్వాత ఆమె నుంచి డబ్బులు డిమాండ్ చేయడంతోపాటు తనకు కావాల్సినప్పుడు రావాలని బెదిరించాడు. మరింతమంది స్త్రీలను శృంగారంలో కోసం పపించాలని వేధించాడు. దీంతో వెంటనే ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా.. షీ?టీమ్స్ బృందాలు అరెస్ట్ చేసినట్లు డీసీపీ డాక్టర్ ఎన్జేపీ లావణ్య తెలిపారు. నిదింతుడికి 3 రోజుల జైలు శిక్ష వేశారు.

**పోలీసులకే షాక్ ఇచ్చిన యువతి..**

ఇలాంటిదే మరో ఘటన వెలుగులోకి వచ్చింది. బేగంపేటకు చెందిన ఓ యువతి తన ఫ్రెండ్స్ తో కలిసి పార్టీ చేసుకుంది. అయితే ఇదంతా రహస్యంగా వీడియో తీసిన పక్క ఇంట్లో ఉండే యువకుడు.. ఆమెను బ్లాక్ మెయిల్ చేశాడు. తనతో పడుకోవాలంటూ వేధించాడు. బాధితురాలి ఫిర్యాదు చేయడంతో షీ?టీమ్స్ నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా 4 రోజుల జైలు శిక్ష విధించింది న్యాయస్థానం. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ దగ్గర ఉండే ఓ యువతి గుర్తు తెలియని వ్యక్తి లైంగిక దాడి చేశాడంటూ ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. కానీ విచారణలో విస్తుపోయే నిజాలు బయటపడడ్డాయి. పోలీసులనే టార్గెట్చేసిన యువతి వారి ఫోన్లు తీసుకుని అశ్లీల చిత్రాలను తన నెంబర్కు పంపించుకుంది. ఆ తర్వాత పోలీసులనే బెదిరించగా ఆమెపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.

**చెత్త బండి డ్రైవర్ పిచ్చి చూపులు..**

హైదరాబాద్లో ఇది అత్యంత దారుణమైన కేసు. ఇంటి చెత్త సేకరించే ఆటో డ్రైవర్ ఓ మహిళను లైగికంగా వేధించాడు. అసభ్యంగా మాట్లాడటం, ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో బాధితురాలు షీ టీమ్స్కు ఫిర్యాదు చేసింది. డెకాయ్ ఆపరేషన్ చేసిన అధికారులు అతన్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా 4 రోజుల జైలు శిక్ష వేసింది. మరో కేసులో ప్రేమ పేరుతో బాలికను ట్రాప్ చేసిన దుర్మార్గుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్, మాదన్నపేట, ఛత్రినాకలో బాలికలను వేధిస్తున్న గ్యాంగ్ను అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ ఇచ్చారు. మరోచోట పెళ్లి చేసుకుంటానని నమ్మించి, కోరిక తీరగానే మొహం చాటేసిన యువకుడిపై షీ?టీమ్స్ పోక్సో కేసు నమోదు చేయించాయి. ఇదిలా ఉంటే.. బహిరంగ ప్రదేశాల్లో యువతులు, మహిళలను టార్చర్ చేస్తున్న 49 మంది పోకిరీలను షీ?టీమ్స్ రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నాయి.

**తియ్యటి మాటలు నమ్మొద్దు..**

ఈ సందర్భంగా ప్రజలు, మహిళలకు పోలీసులు కీలక సూచనలు చేశారు. 'సోషల్ మీడియా పరిచయాలతో అప్రమత్తంగా ఉండండి. అపరిచితుల తియ్యటి మాటల్ని నమ్మకండి. మంచిగా మాట్లాడుతున్నారు కదా అని వ్యక్తిగత వివరాలు, ఫోటోలు షేర్ చేసుకోకండి. ఎవరైనా సోషల్మీడియాలో వేధింపులకు గురిచేస్తే తక్షణమే పోలీసులను ఆశ్రయించండి. మీ గోప్యతకు భంగం వాటిల్లకుండా పరిష్కారం లభిస్తుంది' అని పోస్ట్ పెట్టారు.

## సరస్వతి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు



**కరీంనగర్ :** తెలంగాణలోని భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవహించే "అంతర్వాహిని" సరస్వతీ నదీ పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. అత్యంత పవిత్రమైన ఈ త్రివేణి సంగమ స్నానానికి లక్షల మంది భక్తులు రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తారని తెలిపారు. సరస్వతీ నది పుష్కరాలు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించినప్పటి నుంచి 12 రోజుల పాటు ఆచరిస్తారని, తెలంగాణ ఏర్పడిన వచ్చిన తొలి పుష్కరాలని అన్నారు. 2025 మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కరకాలం ప్రారంభమవుతాయని, అప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని చెప్పారు. మరుసటి రోజు సూర్యోదయం నుంచి పుష్కర పుణ్యస్నానాలు ఆచరించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. సరస్వతి పుష్కరాల కోసం ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్ల వివరాలు భక్తులకు సమగ్రంగా తెలిపేందుకు కాళేశ్వరం సరస్వతి పుష్కరాల వెబ్పోర్టల్, మొబైల్ యాప్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల ప్రారంభించారు. సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులు, యాత్రికులకు సంబంధించిన వివరాలు తెలిపేందుకు వాటిని ప్రారంభించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. 'సరస్వతీ పుష్కరాలు' పండుగకు స్నాన ఘాట్ల విస్తరణతో సహా వివిధ అభివృద్ధి పనులను విస్తృతంగా చేపట్టినట్టు ఇరువురు మంత్రులు తెలిపారు. కొన్ని చిన్న చిన్న పనులు పెండింగ్లో ఉన్నాయని... అవి కూడా పుష్కరాలు ప్రారంభమయ్యేలోపు అయిపోతాయని అధికారులకు మంత్రులు నివేదించారు. ఈ పుష్కరాలు విజయవంతం నిర్వహించేందుకు తమ ప్రభుత్వం చాలా క్రియాశీలకంగా పని చేస్తుందన్నారు మంత్రి. సమ్మక్క సారక్క జాతర, కొమురవెల్లి కల్యాణం, భద్రాచలం కల్యాణం మాదిరి ఈ పుష్కరాలు కూడా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తాము సంకల్పిస్తున్నట్టు చెప్పారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. చలువ పందిళ్లు, టెంట్లు, శాశ్వత మరుగుదొడ్ల ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు వివరించారు. కాళేశ్వరానికి సంబంధించిన వివరాలన్నీ ఆయా వెబ్ సైట్, యాప్ ద్వారా తెలియజేయాలన్నారు. ఆర్టీసీ బస్సులను అవసరానికి అనుగుణంగా నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు మంత్రులు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన ఉచిత బస్సు పథకం ద్వారా దేవాదాయ శాఖకు లాభం చేకూరినట్టు మంత్రి కొండా తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వస్తున్నట్టు మంత్రి కొండా సురేఖ చెప్పారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని మంత్రి సురేఖ సూచించారు. 'ఉత్తరాన ప్రయాగ వద్ద, దక్షిణ భారతంలో కేవలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో మాత్రమే సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని మంత్రి కొండా తెలిపారు. పవిత్ర సరస్వతీ పుష్కర స్నానం చేసిన వారికి సమస్త పాపములు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వాసిస్తారని ఆమె తెలిపారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు ఒక పీఠాధిపతి ఈ పుష్కర స్నానం చేయనున్నట్టు మంత్రి కొండా తెలిపారు. పుష్కర ప్రారంభం మే 15, 16వ తేదీన శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠం, రంగంపేట, మెదక్ నుంచి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి పాల్గొని సరస్వతి పుష్కరాలు ప్రారంభిస్తారన్నారు.

# ఉదయం నిద్రలేవగానే గ్లాసుడు గోరువెచ్చని నీళ్లు తాగితే..!



చిన్నతనం నుంచి తల్లిదండ్రులు, ఆరోగ్య నిపుణులు ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగాలని పదేపదే చెబుతుంటారు. నిజంగా.. దీన్ని సీరియస్‌గా తీసుకునే వారు ప్రతి రోజూ ఈ అలవాటును అనుసరిస్తుంటారు. కానీ చేయలేని వారు అంతే స్థాయిలో నష్టపోతారు కూడా. ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగడం ఓ మంచి అలవాటు. అందుకే చిన్నతనం నుంచి తల్లిదండ్రులు, ఆరోగ్య నిపుణులు ఈ విషయాన్ని పదేపదే చెబుతుంటారు. దీన్ని సీరియస్‌గా తీసుకునే వారు ప్రతి రోజూ ఈ అలవాటును అనుసరిస్తుంటారు. కానీ చేయలేని వారు అంతే స్థాయిలో నష్టపోతారు కూడా. అయితే ఈ అలవాటు మన ఆరోగ్యానికి ఎంత మంచిదో మీకు తెలుసా..? అవును. ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల మన ఆరోగ్యంలో అనేక మార్పులు వస్తాయట. ఆయుర్వేదం నుంచి సైన్స్ వరకు ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు త్రాగడం ప్రయోజనకరమని చెబుతుంది. ఉదయం పూట నిద్ర లేచిన వెంటనే గోరువెచ్చని నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థకు చాలా మేలు జరుగుతుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగించి కడుపు తేలికగా అనిపించేలా చేస్తుంది. ఇది పేగు కండరాలను కూడా సడలిస్తుంది. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు తాగడం వల్ల శరీరం పూర్తిగా నిర్విషీకరణ చెందుతుంది. ఈ నీరు శరీరం నుంచి విషాన్ని బయటకు పంపి, శరీరాన్ని లోపలి నుంచి శుద్ధి చేసి, చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. కొంతమంది నిమ్మకాయ, తేనె కలిపి తాగుతారు. ఇది నిర్విషీకరణ ప్రక్రియకు మరింత సహాయపడుతుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే ఉదయం గోరువెచ్చని నీరు తాగడం మంచిది. ఇది శరీర జీవక్రియను పెంచుతుంది. కాబట్టి, కేలరీలు వేగంగా కరుగుతాయి. ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల రోజంతా శక్తి లభిస్తుందని వైద్యులు అంటున్నారు. శరీరం చురుగ్గా ఉంటుంది కూడా. ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల రక్త ప్రసరణ కూడా మెరుగుపడుతుంది. అదనంగా ఇది గుండె ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఇది కండరాలపై ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది. ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. శరీరాన్ని లోపలి నుంచి శుభ్రపరిచి మేలు చేస్తుంది. దాని ప్రభావాలు చర్మంపై కూడా కనిపిస్తాయి. అంతేకాకుండా గోరువెచ్చని నీరు చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. మొటిమలు, ముడతలను తగ్గించి చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. చర్మ సంబంధిత సమస్యలతో బాధపడేవారు రోజూ ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది.

# నాన్ వెజ్ తినని వారికి అద్భుత వరం ఈ పండు!

బంగారు రంగులో సువాసనలు వెదజల్లే పనస తొనలను ఎవరు ఇష్టపడరు చెప్పండి.. నిజానికిది సీజనల్ పండు. అందుకే డిమాండ్ కూడా కొంచెం ఎక్కువే. ఇది రుచిని పెంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఈ పండులో పోషకాలు పుష్కలంగా ఉంటాయని, మాంసానికి ప్రత్యామ్నాయంగా తినవచ్చని వైద్యులు సైతం చెబుతున్నారు. పనస పండులో ఆరోగ్యకరమైన పోషకాలు పుష్కలంటా ఉంటాయి. అందుకే వీటిని విరివిగా వినియోగిస్తారు. అనేక రకాల ఆహారాలలో కూడా ఉపయోగిస్తుంటారు. దీని వాసన ఆహార రుచిని రెట్టింపు చేస్తుంది. దీన్ని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం. ఈ పండులో విటమిన్లు, ఖనిజాలు, కాల్షియం, కార్బోహైడ్రేట్లు, ఎలక్ట్రోలైట్లు, ఐరన్, పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల ఇది ఇతర పండ్ల కంటే ఎక్కువ పోషకాలను కలిగి ఉంటుంది. పనస పండులో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి డయాబెటిస్ వంటి వ్యాధుల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. పనస పండు పోషకాలతో పాటు పొటాషియం, ఫైబర్‌ను అధికంగా కలిగి ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా సహాయపడుతుంది. పనస పండులో ఫైబర్, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. దాని విత్తనాలలోని ఈ సమ్మేళనాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి. పనస పండులో తక్కువ గ్లైసెమిక్ సూచిక ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. పనసకాయను మితంగా తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. పనస పండు అధిక రక్తపోటును నియంత్రించడమే కాకుండా, గుండె సంబంధిత ఇతర ఆరోగ్య సమస్యలను కూడా నివారిస్తుంది. ఈ పండులో



ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలను తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పనస పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా, అజీర్ణం, మలబద్ధకం సమస్యలను క్రమంగా తొలగిస్తుంది. ఈ పండులోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు శరీరంలో కనిపించే ఫ్రీ రాడికల్స్‌కు వ్యతిరేకంగా రక్షణ కల్పిస్తాయి. అంతేకాకుండా శరీరంలో క్యాన్సర్ కణాలు ఏర్పడకుండా నిరోధించడంలోనూ సహాయపడతాయి.

# సాయంత్రం 7 లోపు భోజనం ముగిస్తున్నారా



సాయంత్రం 7 గంటల్లోపు భోజనం చేయడం కేవలం ఆహార అలవాటు మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన జీవనశైలికి దారితీసే శక్తివంతమైన ఆచారం. ఈ సమయంలో భోజనం చేయడం జీర్ణక్రియను మెరుగుపరచడం నుండి గుండె ఆరోగ్యాన్ని కాపాడడం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఆయుర్వేదం, ఆధునిక శాస్త్రీయ అధ్యయనాలు ఈ అలవాటును బలంగా సమర్థిస్తాయి, శరీర గడియారాన్ని సమతుల్యం చేస్తూ, మానసిక, శారీరక శ్రేయస్సును పెంచుతాయి. సాయంత్రం 7 గంటల్లోపు భోజనం చేయడం ఆరోగ్యకరమైన జీవనశైలిలో ముఖ్యమైన అలవాటు. ఈ సమయంలో భోజనం చేయడం వల్ల శరీరం జీర్ణక్రియ, జీవక్రియ, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ ఆచారం ఆయుర్వేదం, ఆధునిక శాస్త్రీయ అధ్యయనాలలో ఎప్పటినుంచో ప్రాచుర్యం పొందింది. సాయంత్రం 7 గంటల్లోపు భోజనం చేయడం జీర్ణక్రియను గణనీయంగా మెరుగుపరుస్తుంది. రాత్రి సమయంలో శరీరం జీవక్రియ రేటు తగ్గుతుంది, జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తి మందగిస్తుంది. ఆలస్యంగా భోజనం చేస్తే, ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది, దీనివల్ల అజీర్ణం, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తవచ్చు. ముందుగానే భోజనం చేయడం ద్వారా శరీరం ఆహారాన్ని సమర్థవంతంగా జీర్ణం చేస్తుంది, పేగు ఆరోగ్యాన్ని పెంచుతుంది. ఆయుర్వేదం ప్రకారం, సూర్యాస్తమయం తర్వాత రెండు గంటలలోపు భోజనం పూర్తి చేయడం జీర్ణ వ్యవస్థకు అనుకూలం. సాయంత్రం 7 గంటల్లోపు భోజనం చేయడం బరువు నియంత్రణలో సహాయపడుతుంది. ఆలస్యంగా భోజనం చేస్తే, శరీరం కేలరీలను శక్తిగా మార్చకుండా కొవ్వుగా నిల్వ చేస్తుంది, ఇది బరువు పెరగడానికి దారితీస్తుంది. అధ్యయనాల ప్రకారం, రాత్రి 7 గంటల్లోపు తేలికపాటి భోజనం చేసేవారిలో ఊబకాయం, ఇన్సులిన్ రెసిస్టెన్స్ ప్రమాదం తక్కువగా ఉంటుంది. ఈ అలవాటు జీవక్రియను సమతుల్యం చేస్తుంది, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి సహాయపడుతుంది. రాత్రి 7 గంటల్లోపు భోజనం చేయడం నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. ఆలస్యంగా భోజనం చేస్తే, శరీరం జీర్ణక్రియపై దృష్టి పెడుతుంది, దీనివల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. గ్యాస్ట్రోఎసోఫాగియల్ రిఫ్లక్స్ వంటి సమస్యలు కూడా రాత్రి నిద్రను భంగపరచవచ్చు. ముందుగానే భోజనం చేయడం ద్వారా శరీరం విశ్రాంతి స్థితిలోకి వెళ్తుంది, గాఢ నిద్రను ప్రోత్సహిస్తుంది. మంచి నిద్ర మానసిక ఆరోగ్యాన్ని, రోజువారీ శక్తిని పెంచుతుంది. సాయంత్రం 7 గంటల్లోపు భోజనం చేయడం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆలస్య భోజనం రక్తంలో షుగర్ స్థాయిలు, ట్రైగ్లిజరైడ్‌లను పెంచుతుంది, ఇవి గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ అధ్యయనాల ప్రకారం, రాత్రి 7 గంటల తర్వాత భోజనం చేసేవారిలో గుండె సంబంధిత సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. ముందుగా భోజనం చేయడం రక్తపోటును నియంత్రిస్తుంది, కొలెస్ట్రాల్ స్థాయిలను సమతుల్యం చేస్తుంది, గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.


# ఏ టైంలో స్నానం చేస్తే మేలు..



మంచి ఆరోగ్యానికి స్నానం చాలా అవసరం. స్నానం శరీరాన్ని శుభ్రపరచడమే కాకుండా మనసును కూడా ప్రశాంతపరుస్తుంది. కానీ చాలా మంది ఉదయం స్నానం చేస్తారు. మరి కొంతమంది రాత్రిపూట స్నానం చేస్తారు. భారతీయులుగా మనం ఎక్కువగా ఉదయం స్నానం చేయడానికి ఇష్టపడతాం. ప్రతి ఒక్కరికీ ప్రతిరోజూ స్నానం చేసే అలవాటు ఉంటుంది. మంచి ఆరోగ్యానికి స్నానం చాలా అవసరం. స్నానం శరీరాన్ని శుభ్రపరచడమే కాకుండా మనసును కూడా ప్రశాంతపరుస్తుంది. కానీ చాలా మంది ఉదయం స్నానం చేస్తారు. మరి కొంతమంది రాత్రిపూట స్నానం చేస్తారు. భారతీయులుగా మనం ఎక్కువగా ఉదయం స్నానం చేయడానికి ఇష్టపడతాం. కానీ చైనా, జపాన్, కొరియా వంటి దేశాల్లో రాత్రిపూట స్నానాలు చేసే అలవాటు ఉంది. కానీ ఈ రెండింటిలో ఏది మంచిదో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? సాధారణంగా చాలా మంది సాయంత్రం లేదా రాత్రి పూట స్నానం చేస్తారు. ఇలా చేయడం వల్ల రోజులో శరీరంపై పేరుకుపోయిన టాక్సిన్స్, మురికి పూర్తిగా తొలగిపోతాయి. అలాగే, వారికి రాత్రిపూట విశ్రాంతి అవసరం కాబట్టి, బాగా నిద్రపోవడానికి ఇలా చేస్తారు. దీనివల్ల ఒత్తిడి తగ్గుతుందని చాలా మంది నమ్ముతారు. ముఖ్యంగా చైనా వంటి దేశం.. తేమతో కూడిన, ఉష్ణమండల ప్రాంతం. కాబట్టి ఇక్కడి ప్రజలకు ఎక్కువగా చెమట పడుతుంది. అందుకే వారు రాత్రిపూట స్నానాలు చేయడానికి ఇష్టపడతారు. రాత్రిపూట స్నానం చేయడం మంచిదని నిపుణులు కూడా చెబుతున్నారు. రోజంతా కష్టపడి పనిచేసిన తర్వాత స్నానం చేయడం వల్ల అలసట తగ్గి బాగా నిద్రపోతుందట. చాలా మంది ఉదయం,రాత్రి స్నానం చేస్తారు. ఆయుర్వేదంలో మాత్రం ఉదయం సూర్యోదయానికి ముందు, సాయంత్రం సూర్యాస్తమయానికి ముందు స్నానం చేయడం ఉత్తమమని చెబుతుంది. అలాగే ఆయుర్వేదం ప్రకారం మధ్యాహ్నం స్నానం చేయడం మంచిది కాదు. మధ్యాహ్నం స్నానం చేయడం వల్ల అనేక వ్యాధులు వస్తాయి. ఇది మయోసైటిస్ అనే వాపుకు సంబంధించిన వ్యాధిని కలిగిస్తుందట. మధ్యాహ్నం స్నానం చేయడం వల్ల వెన్నునొప్పి, మోకాళ్ల నొప్పులు, కంటి సమస్యలు కూడా వస్తాయని నిపుణులు అంటున్నారు. తిన్న తర్వాత కూడా స్నానం చేయకూడదని నిపుణులు అంటున్నారు. భోజనం తర్వాత, ఆహారాన్ని జీర్ణం చేసుకోవడానికి కడుపుకు ఎక్కువ శక్తి, సరైన శరీర ఉష్ణోగ్రత అవసరం. అంతేకాకుండా, ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి తిన్న తర్వాత స్నానం చేయడం మంచిది కాదు. దీనివల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. అందుకే నిపుణులు తిన్న గంట తర్వాత లేదా గంటన్నర తర్వాత మాత్రమే స్నానం చేయాలని అంటున్నారు.

# క్యాన్సర్ రాకుండా ఉండాలంటే ఈ పండు మస్తు పని చేస్తుంది!

డ్రాగన్ ఫ్రూట్ లో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. అలాగే ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు బాగా ఉంటాయి. ఇవి శరీరంలో రోగాలు రాకుండా కాపాడుతాయి. వైరస్, బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్లు దరిచేరకుండా ఉంటాయి. ఈ పండు తినడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్ లో కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటుంది. సాచురేటెడ్ కొవ్వులు కూడా చాలా తక్కువగా ఉంటాయి. ఒమేగా 3, ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉండటం వల్ల గుండె బలంగా ఉంటుంది. హృదయ సంబంధ సమస్యలు రాకుండా ఉంటాయి. డ్రాగన్ ఫ్రూట్‌లో బీటాసయానిన్స్, ఫ్లేవనాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. వీటితో పాటు విటమిన్ సి కూడా శరీరానికి అందుతుంది. ఇవి శరీరంలో ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గిస్తాయి. దీంతో క్యాన్సర్ కణాలు పెరగకుండా ఉండే అవకాశం ఉంటుంది. ఈ పండులో కాల్షియం, మెగ్నీషియం లాంటి పోషకాలతో పాటు ఫాస్పరస్ కూడా ఉంటుంది.




# నాని 'హిట్ 3' సంచలనం..
# విడుదలైన ఆరు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్!

టాలీవుడ్ టాలెంటెడ్ హీరో నాని నటించిన తాజా చిత్రం 'హిట్ 3' బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. మే 1, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం.. ఆరు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ సాధించి ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది. విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న 'హిట్ 3' ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. నాని కెరీర్‌లోనే అత్యంత వేగంగా బ్రేక్ ఈవెన్ సాధించిన చిత్రం ఇదే కావడం విశేషం. ఈ సినిమా ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్లను దాటి, నిర్మాతలకు లాభాల పంట పండిస్తోంది. 'హిట్' ఫ్రాంచైజీలో వచ్చిన ఈ మూడో చిత్రంపై విడుదలకు ముందు నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. వాటిని అందుకుంటూ, హిట్ 3 సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించడంలో సఫలమైంది. నాని నటన, శైలేష్ కోలను కథనం, దర్శకత్వం సినిమా విజయానికి ప్రధాన కారణాలని విశ్లేషకులు చెబుతున్నారు. తక్కువ సమయంలోనే బ్రేక్ ఈవెన్ సాధించిన ఈ చిత్రం రాబోయే రోజుల్లో మరిన్ని రికార్డులు సృష్టిస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. దాంతో, నాని అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు కూడా ఈ సినిమా బ్లాక్ బస్టర్ కావడంతో ఆనందిస్తున్నారు.

# ఈసారి తిరుమల దర్శనం..
# జీవితంలో మర్చిపోను

'నా జీవితంలోనే ఈ రోజు (మే 08) స్వామి దర్శనం అద్భుతంగా జరిగింది. థ్యాంక్స్ టూ అభయ్(కొడుకు). నిన్న రాత్రి స్వాతి(భార్య)-నేను మా రూంలో నిద్రపోతుంటే.. అభయ్ ఎవరితోనూ మాట్లాడుతున్నట్లు అనిపించి వచ్చి చూశాం. చేతిలో స్వామి కీ చైన్ పట్టుకుని దేవుడితో మాట్లాడుతూ కనిపించాడు. తనతో పాటు ఇంటికి వచ్చేయమని వెంకటేశ్వర స్వామిని అడుగుతున్నాడు. ఇదంతా చూసి నాకు చాలా ముద్దుగా అనిపించింది. ఈ రోజు ఉదయం దర్శనం ముగిసిన తర్వాత బయటకొచ్చేస్తుంటే అయ్యగారు(దేవుడు) నుంచి మరోసారి పిలుపు వచ్చింది. దాదాపు 10 నిమిషాల పాటు గర్భగుడిలో కూర్చున్నాం. ఇదంతా అనిర్వచనీయమైన అనుభూతి. అభయ్ కి దేవుడి ఇచ్చిన బహుమతిలా అనిపించింది. నమో వెంకటేశాయ' అని శైలేష్ కొలను రాసుకొచ్చాడు. స్వతహాగా డాక్టర్ అయిన శైలేష్ కొలను.. ఆస్ట్రేలియాలో జాబ్ చేశాడు. కానీ సినిమాలపై ఆసక్తితో తిరిగి స్వదేశానికి వచ్చేశాడు. 2020లో 'హిట్' మూవీతో సక్సెస్ అందుకున్నాడు. దీని తర్వాత హిట్ 3, సైంధవ్, తాజాగా హిట్ 3 చిత్రాలతో ప్రేక్షకుల్ని ఎంటర్ టైన్ చేశాడు. త్వరలో కొత్త ప్రాజెక్ట్ గురించి ప్రకటించనున్నాడు.





# మరో డిఫరెంట్ మూవీతో మంచు హీరో

గత కొన్నిరోజుల నుంచి మంచు కుటుంబం వార్తల్లో నిలుస్తూనే ఉంది. ఎందుకంటే మనోజ్-విష్ణు మధ్య మొదలైన పంచాయితీ.. కొన్నిరోజుల ముందు వరకు కూడా సాగింది. మరీ ముఖ్యంగా 'కన్నప్ప'కు పోటీగా తన 'భైరవం' సినిమాని రిలీజ్ చేస్తానని మనోజ్ ప్రకటించడం హాట్ టాపిక్ ?అయింది. కన్నప్ప వాయిదా పడటంతో మనోజ్ కూడా సైలెంట్ అయిపోయాడు. సరే ఈ సంగతులన్నీ పక్కనబెడితే మంచు మనోజ్ నుంచి మరో క్రేజీ న్యూస్ బయటకొచ్చింది. 'అత్తరు సాయిబు' పేరుతో ఓ సినిమా చేయబోతున్నాడని టాక్ వినిపిస్తుంది. గతంలో '90 ఎమ్ఎల్' తీసిన దర్శకుడు శేఖర్ రెడ్డి.. మనోజ్ తో మూవీ చేయబోతున్నాడని తెలుస్తోంది. టైటిల్ చూస్తేనే సమ్ థింగ్ డిఫరెంట్ అనేలా ఉంది. మరి ఈ మూవీలో మనోజ్ ఎలా కనిపిస్తాడో ఏమో? ప్రస్తుతానికి ఇదంతా ఇంకా అనధికారికమే. త్వరలో ప్రకటిస్తారేమో? మనోజ్ కెరీర్ విషయానికొస్తే.. చాన్నాళ్లుగా సినిమాలకు దూరమైన ఇతడు.. 'మిరాయ్', 'భైరవం' సినిమాల్లో నటించాడు. ఈ రెండు ఈ ఏడాదే థియేటర్లలోకి రానున్నాయి



## వీరమల్లు పరాక్రమం చూపించేది జూన్‌లోనా..

# కొత్త రిలీజ్ డేట్‌పై ఆసక్తికర చర్చ

రాజకీయాలలోకి వచ్చాక పవన్ కళ్యాణ్ సినిమాలు చేయడం పూర్తిగా తగ్గించేశారు. ఆయన ఎప్పుడో కమిటైన హరిహర వీరమల్లు చిత్రం పూర్తి చేసి త్వరగా ప్రేక్షకుల ముందుకు తేవాలని అనుకున్నా కూడా అది కుదరడం లేదు. రిలీజ్ డేట్ చెప్పడం సడెన్ గా వాయిదా వేయడం గత ఏడాదిగా చూస్తూనే ఉన్నాం. దాదాపు 12 సార్లు మూవీ రిలీజ్ వాయిదా పడింది. చివరిగా మే 9న రిలీజ్ అంటూ మరో తేదీ ప్రకటించారు. కానీ పవన్ అప్పటికి పూర్తి చేయాల్సిన పార్ట్ మిగిలిపోవడంతో చిత్రం తిరిగి వాయిదా పడింది. అయితే ఇటీవల చిత్రానికి సంబంధించి ఓ అప్‌డేట్ ఇచ్చారు. మూవీ షూటింగ్ పూర్తైందని తెలిపారు. దీంతో అందరు మూవీ జూన్‌లో వస్తుందేమో అని అనుకుంటున్నారు. తాజాగా హరిహర వీరమల్లు రిలీజ్ డేట్‌కి సంబంధించిన ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఈ మూవీ జూన్ 12 రిలీజ్ కానున్నట్లు టికెట్స్ బుకింగ్ యాప్ 'బుక్ మై షో తెలిపింది. దీనికి సంబంధించి ఓ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే, ఇదే రిలీజ్ డేట్ అంటూ పవన్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ కూడా ఫిక్స్ చేసేస్తున్నారు. మరి ఇది నిజమా? అబద్ధామా? అన్నది తేల్చా ల్సింది మేకర్స్. వాళ్లు అధికారికంగా ఇంకా ఎలాంటి రిలీజ్ డేట్ ప్రకటించలేదు. మరి ఈ తేదీ విషయంలో మేకర్స్ ఆలోచన చేస్తున్నట్లుగా లీక్ రావడంతో బుక్ మై షో ఇలా ప్రకటించి ఉంటుందా అనే దానిపై క్లారిటీ రావలసి ఉంది. అయితే ప్రస్తుతం సినిమాకి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. చిత్రీకరణ పూర్తయినంత వరకూ సీజీ పూర్తయింది. బ్లాక్ బస్టర్ సాంగ్స్, అదిరిపోయే ట్రైలర్ త్వరలోనే విడుదల కానున్నట్టు తెలుస్తుంది. ఇప్పటికే రీ రికార్డింగ్, డబ్బింగ్, వీఎఫ్ఎక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చిత్రానికి సంబంధించి విడుదలైన లుక్స్, సింగిల్స్ ఆకట్టుకుంటున్నాయి.పవన్ సరసన నిధి అగర్వాల్ జంటగా నటిస్తుండగా.. బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, నోరాహి ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్తా, సునీల్, నాజర్, కబీర్ సింగ్, సుబ్బరాజు తదితరులు కీలక పాత్రలు పోషించారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,